కావలెను
ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly
సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సాహవంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయుటకై స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జులు కావలెను
వెంటనే కావలెను
• బ్యూరో ఇన్‌చార్జులు
• స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్‌సి ఇన్‌చార్జిలు
• మండల రిపోర్టర్లు
అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
వ్యాట్సాప్: 8309979541, 9848194722

ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 24 | సంచిక : 125 | హైదరాబాద్ | మంగళవారం, 12 మార్చి 2024 | పేజీలు : 8 | వెల: రూ.1/

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

భద్రాద్రి వేదికగా ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

పథకాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్
డబుల్ ఇళ్ల పేరుతో పేదలకు కెసిఆర్ మోసం
డబుల్ ఇళ్లున్న ఊరుచూపితే ఓట్లు అడగబోం
కెసిఆర్‌కు సిఎం రేవంత్ సవాల్
ఎన్ని ఇళ్లు కట్టించారో చూపాలని బిజెపికి కూడా సవాల్
వరదనీటి కరకట్ట నిర్మించేందుకు 500కోట్లు మంజూరు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)
భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం ఎంతో సంతోషంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భగవంతుడి సన్నిధిలో ఈ కార్యక్రమం ప్రారంభించడంఆనందంగా ఉందన్నారు. అన్నింటికి మించి కాంగ్రెస్‌ను ఆదరిస్తున్న ఖమ్మం జిల్లా నుంచి కార్యక్రమం చేపట్టడం మరింతి ద్విగుణీకృతంగా ఉందన్నారు. సోమవారం భద్రాద్రిలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పేదల సొంతింటి కల నాడు ఇందిరమ్మ పాలనలో ఉంటే నేడు ప్రజా పాలనలో మళ్లీ ఇందిరమ్మ ఇళ్ల పథకం అని అన్నారు. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉండేలా పేద వాళ్ళు ఆత్మ గౌరవంతో బతికేలా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇంటి పట్టా ఆడబిడ్డ పేరు మీద ఇస్తామన్నారు. డబ్బా

మిగతా 2లో..



మహిళా సదస్సుకు విస్తృత ఏర్పాట్లు

లక్షమంది మహిళలు వచ్చే అవకాశం
వారికి ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు
అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)
సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం నిర్వహించనున్న రాష్ట్ర మహిళా సదస్సు ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత ఉన్నతాధికారులతో సోమవారం సమీక్షించారు. రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ ఈ మహిళా సదస్సుకు దాదాపు ఒక లక్ష మంది స్వయం సహాయక మహిళా సభ్యులు పాల్గొంటున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సదస్సు ప్రాంగణంలో సరిపడ సీట్లు, త్రాగునీరు, మొబైల్ టాయిలెట్స్, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. ప్రాంగణ సమీపంలో ఆయా జిల్లాల నుండి వచ్చే బస్సులకు పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని, గేట్ ల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రాంగణంలో వారికి సిద్ధంగా ఉంచిన

మిగతా 2లో..

మాల్దీవులను వీడిన భారత సైనికులు

(ప్రజాతీర్పు ప్రతినిధి, మాలే)
మాల్దీవులలోని భారత సైన్యంలో దాదాపు 25 మంది సోమవారం స్వదేశానికి బయల్దేరారు. మాల్దీవులకు భారత్ బహుమతిగా ఇచ్చిన హెలికాప్టర్ కార్యకలాపాలను వీరు నిర్వహించేవారు. వీరు ఆ బాధ్యతలను ఇండియన్ పౌర సిబ్బందికి అప్పగించారు. ఈ వివరాలను మాల్దీవ్స్ నేషనల్ డిఫెన్స్ ఫోర్స్(ఎంఎన్‌డీఎఫ్) ప్రతినిధి చెప్పినట్లు ఆ దేశ మీడియా సోమవారం వెల్లడించింది. అయితే భారత రక్షణ శాఖ దీనిని ధ్రువీకరించలేదు. మాల్దీవుల్లో మిగిలిన భారతీయ సైనికులు మే 10 నాటికి తిరిగి భారత్‌కు వెళ్లిపోతారని ఎంఎన్‌డీఎఫ్ ప్రతినిధి చెప్పినట్లు మాల్దీవుల మీడియా తెలిపింది. మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు కూడా ఇదే విషయాన్ని గతంలో చెప్పారు. భారత దేశానికి చెందిన సైనికులు కానీ, సాధారణ అధికారులు కానీ మే 10 తర్వాత మాల్దీవుల్లో ఉండరన్నారు.

నేటి నుంచి రంజాన్ ఉపవాసదీక్షలు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)



ముస్లిములు పవిత్రంగా భావించే రంజాన్ ప్రార్థనలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. సోమవారం రాత్రి నెలవంక కనిపించడంతో ఉపవాస దీక్షలు ప్రారంభించాలని మతపెద్దలు పిలుపునిచ్చారు.ఆధ్యాత్మిక సౌరభాలు పరిమళించే వరాల వసంతం రంజాన్ రోజులు. పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించింది ఈ మాసంలోనే. ప్రతి ఒక్కరూ పరిపూర్ణమైన ప్రేమమూర్తిగా మనిషిలో క్రమశిక్షణ, ఐక్యత, సర్వమానవ సౌభ్రాతృత్వం, సహనశీలం, కోర్కెలను అదుపులో పెట్టుకొనే మనోశ్చలత, దయ, దానగుణం పెంపొందించుకోవడం రంజాన్ మాసం ప్రత్యేకత. ఉమ్మడి జిల్లాలోని ఈద్గాలు, మసీదుల వద్ద ప్రార్థనలకు ఏర్పాట్లు చేశారు.

దేశ సాంకేతిక విప్లవంలో మహిళలే కీలకం

మరింత విస్తరించనున్న డ్రోన్ సాంకేతికత
సశక్తి నారీ వికసిత్ భారత్ కార్యక్రమంలో మోడీ
మరోమారు తమదే అధికారమని ధీమా

(ప్రజాతీర్పు ప్రతినిధి, న్యూఢిల్లీ)
భారత్‌లో సాంకేతిక విప్లవాన్ని మహిళలే ముందుండి నడిపిస్తారని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన దిల్లీలో జరిగిన సశక్తి నారీ వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. 21వ శతాబ్దంలో మహిళలు ఐటీ, స్పేస్, సైన్స్ రంగాల్లో ఎలా పేరు తెచ్చుకొంటున్నారో చూస్తున్నాం. ప్రపంచంలోనే కమర్షియల్ విమానాలను నడిపే మహిళా పైలట్ల సంఖ్య భారత్‌లోనే అత్యధికం. రానున్న రోజుల్లో

మిగతా 2లో..

అభివృద్ధికి నిదర్శనం.. పులివెందుల పట్టణం

రూ.861.84 కోట్లతో అభివృద్ధి చేసిన పలు నిర్మాణాలు
ప్రారంభోత్సవం చేసిన ముఖ్యమంత్రి జగన్

(ప్రజాతీర్పు ప్రతినిధి, పులివెందుల)
అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనంగా తీర్చిదిద్దిన పులివెందుల పట్టణం రాష్ట్రానికే ఆదర్శనీయం.. అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై జనం ముందు సగర్వంగా పేర్కొన్నారు. ఒక్క రోజు జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాకు విచ్చేసిన జగన్ మోహన్ రెడ్డి.. సోమవారం పులివెందుల పట్టణ, నియోజకవర్గ పరిధిలో రూ. 861.84 కోట్లతో అభివృద్ధి చేసిన పలు నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేసిన పలు నిర్మాణాల వివరాలు..ఇలావున్నాయి. రూ. 500 కోట్ల నాబార్డ్, ఆర్.ఐ.డి.ఎఫ్-37 నిధులు వెచ్చించి.. అధునాతన వసతులతో నూతనంగా నిర్మనించిన డా. వైఎస్ఆర్ గవర్నమెంట్ మెడికల్ కళాశాల, గవర్నమెంట్ జెనరల్ హాస్పిటల్ (జిజిహెచ్) భవనాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఇందులో ప్రతి ఏడాది 150 మంది వైద్య విద్యార్థుల అడ్మిషన్ తో మొత్తం 750 మంది విద్యార్థులు, 627 పడకల కేపాసిటీతో టీచింగ్

మిగతా 2లో..

మహిళా సదస్సుకు విస్తృత ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)...

సీట్ల వద్దకు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. సదస్సులో పాల్గొనే ప్రజా ప్రతినిధులకు, పాల్గొంటున్న మహిళలకు సరిపడ సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆమె పేర్కొన్నారు. మైక్ సిస్టం ఏర్పాటు, బ్యారికేడింగ్, ప్రత్యేక క్యూ లైన్స్లు తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు..ఈ సమావేశంలో డిజిపి రవి గుప్త, అడిషనల్ డీజీ అభిలాష బిస్త్, సిటీ పోలీస్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానీయా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ రోనాల్డ్ రోస్, మున్సిపల్ శాఖ డైరెక్టర్ దివ్య, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, హైదరాబాద్ , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్లు అనుదీప్ ,గౌతమ్ , సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరి కృష్ణ, సిటీ అదనపు పోలీసు కమిషనర్ విక్రమ్ జిత్ మాన్, రోడ్లు భవనాలు శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ గణపతి రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రికి.. ఘన స్వాగతం

(ప్రజాతీర్పు ప్రతినిధి, కడప)

జిల్లాలో ఒక్క రోజుపర్యటనలో భాగంగా సోమవారం రోజు ఇడుపులపాయ, పులివెందులలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేందుకు గన్నవరం నుండి బయలుదేరి ఉదయం 10.22 గంటలకు కడప విమానాశ్రయంకు చేరుకున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి ఘన స్వాగతం లభించింది. కడప విమానాశ్రయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్. బి. అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు, నగర మేయర్ కె. సురేష్ బాబు, ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ మల్లికార్జున రెడ్డి, ఎమ్మెల్సీలు పి. రామ సుబ్బారెడ్డి, ఎం. రామచంద్రా రెడ్డి, డి.సి. గోవిందరెడ్డి, రమేష్ యాదవ్, ఎమ్మెల్యేలు పి. రవీంద్రనాథ్ రెడ్డి, రఘురామిరెడ్డి, దాసరి సుధ, మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, సుధీర్ రెడ్డి ఇతర నాయకులు అధికారులు, తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆప్యాయంగా అందరిని పేరుపేరున పలకరించి పులివెందుల లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేందుకు ఉదయం 10.41 గంటలకు హెలికాప్టర్ లో బయలుదేరి వెళ్లారు.

నూతన ఆర్టీఐ కమిషనర్ల ప్రమాణం

(ప్రజాతీర్పు ప్రతినిధి, విజయవాడ)

రాష్ట్ర సమాచార కమిషన్ కు నూతనంగా నియమించబడిన ముగ్గురు సమాచార కమిషనర్లు చావలి సునీల్,రెహానా బేగం,అల్లారెడ్డి ఉదయ భాస్కర్ రెడ్డిలచే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సమాచార కమిషనర్లుగా ప్రమాణం చేయించారు.ఈ మేరకు సోమవారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయంలో సమాచార కమిషనర్ల ప్రమాణ స్వీకార జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర సమాచార కమిషన్ ముఖ్య సమాచార కమిషనర్ మెహబూబ్ భాషా,ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్,సమాచార కమిషనర్లు ఐలాపురం రాజా,శామ్యూల్ జొనాతన్,కాకర్ల చెన్నారెడ్డి,సమాచార కమిషన్ లా సెక్రటరీ జి.శ్రీనివాసులు, ప్రభుత్వ సలహాదారు(పబ్లిక్ పాలసీ) నేమాని భాస్కర్,నూతన సమాచార కమిషనర్ల కుటుంబ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బ్రెయిన్ డెడ్‌కు గురైన ఇద్దరు వ్యక్తులు

అవయవ దానానికి ముందుకు వచ్చిన కుటుంబాలు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఇద్దరు వ్యక్తులు బ్రెయిన్‌డెడ్‌కు గురయ్యారు. వారిద్దరికి చెందిన అవయవాలను దానం చేసి వారి కుటుంబ సభ్యులు గొప్ప మనసు చాటుకున్నారు. బ్రెయిన్ డెడ్‌కు గురైన వారిలో ఒకరు రైతు కాగా, మరొకరు పోలీసు కానిస్టేబుల్. కరీంనగర్ జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్ గంగాధర అంజయ్య(49) మార్చి 2వ తేదీన బైక్ ప్రమాదానికి గురయ్యాడు. దీంతో అంజయ్యను కరీంనగర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ్నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం సోమాజిగూడ లోని యశోద ఆస్పత్రికి తరలించారు. ఐసీయూలో నాలుగు రోజులు ఉంచి చికిత్స అందించారు. మార్చి 10వ తేదీన మధ్యాహ్నం 12:15 గంటల సమయంలో అంజయ్య బ్రెయిన్‌డెడ్‌కు గురైనట్లు వైద్యులు నిర్ధారించారు. నల్లగొండ జిల్లాలోని దోనకల్ గ్రామానికి చెందిన 28 ఏండ్ల యాశ చిత్తరంజన్ రెడ్డి డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతను రైతు కూడా. మార్చి 5వ తేదీన ఆయనకు తీవ్రమైన తలనొప్పి రావడంతో కుటుంబ సభ్యులు నల్లగొండలోని ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడ్నుంచి మలక్‌పేటలోని యశోదకు తరలించారు. నాలుగు రోజుల పాటు ఐసీయూలో ఉంచినప్పటికీ అతని ఆరోగ్యం మెరుగుపడలేదు. మార్చి 9వ తేదీన మధ్యాహ్నం 2:05 గంటలకు బ్రెయిన్ డెడ్‌కు గురైనట్లు వైద్యులు తెలిపారు. ఇక ఈ ఇద్దరు బ్రెయిన్ డెడ్‌కు గురి కావడంతో వారి అవయవాలను దానం చేసేందుకు జీవన్ దాన్ సంస్థ కుటుంబ సభ్యులను ఒప్పించింది. ఇద్దరికి సంబంధించిన కిడ్నీలు, కార్నియాతో పాటు లివర్‌ను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. ఇద్దరి నుంచి 9 అవయవాలను దానం చేసి గొప్ప మనసు చాటుకున్నారు.

భద్రాద్రి వేదికగా ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)...

ఇళ్ళు వద్దు పండగ పూట బిడ్డ అల్లుడు వస్తే ఎక్కడ ఉంటారు అంటూ పేదల కలల మీద కేసీఆర్ రాజకీయ వ్యాపారం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ మోసానికి కాలం చెల్లిందని తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను బొంద పెట్టారన్నారు. ఇలా పదేళ్లు ప్రజలను మోసం చేశారని అన్నారు. బడుగు వర్గాల ఆత్మ గౌరవమే ఇందిరమ్మ ఇళ్లని.. పేదల కష్టాలు చూసి ఆనాడు ఇందిరాగాంధీ ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాచలం స్వామి వారి ఆశీర్వాదం తీసుకుని పథకం ప్రారంభించానని.. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు మహిళల పేరుతోనే ఉంటాయని స్పష్టం చేశారు. అంతకు ముందు సీఎం రేవంత్ భద్రాచలం సీతారాముని ఆలయానికి వెళ్లారు. ఆలయ ఈవో, వేద పండితులు పూర్ణ కుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. సీఎం వెంట మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క ఉన్నారు. పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే ఈ పథకం లక్ష్యమని చెప్పారు. రూ.22,500 కోట్లతో 4,50,000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని.. పదేళ్లు చెప్పిన కథనే మళ్లీ మళ్లీ చెప్పి తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. అందుకే కేసీఆర్ పాలనను బొందపెట్టి ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ కు సవాల్ విసిరారు. ఏ ఊరిలో కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారో ఆ ఊర్లోనే ఆయన ఓట్లు అడగాలని.. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన గ్రామాల్లో తాము ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేశారు. పేదలకు ఇళ్లు ఇస్తామన్న బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని డిమాండ్ చేశారు. 2022 నాటికి అందరికి ఇళ్లు అని చెప్పి మోడీ మోసం చేశారని అన్నారు. ఢిల్లీలో రైతులను బలి తీసుకున్న ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమని ధ్వజమెత్తారు. కేసీఆర్‌తో పాటు బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, లక్ష్మణ్‌లకు కూడా ముఖ్యమంత్రి సవాల్ విసిరారు. 'తెలంగాణలో ఎన్ని ఇళ్ళు ఇచ్చారో బీజేపీ నాయకులు చెప్పాలి. ఢిల్లీలో రైతులను తుపాకీ తూటాలకు బలి తీసుకుంది మోదీ సర్కార్. ఏడాదికి రెండు

కోట్ల ఉద్యోగాలు ఎక్కడ బీజేపీ నేతలని నిలదీయాలి. కేసీఆర్, మోదీనీ బహిరంగ సభలో బండకేసి ఉతుకుతాం' అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.'ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ కు ఓ బలమైన బంధం ఉంది. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఖమ్మం జిల్లాలో ప్రారంభించామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పేదలకు ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు అందించేందుకు ఈ పథకాన్ని ప్రారంభించాం. నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం అని రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల బాధ చూసే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 'ఇచ్చిన హామీలను 90 రోజుల్లోగా అమలు చేస్తున్నాం. సొంతింటి కల సాకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారు. ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించాం. గత ప్రభుత్వాలు కట్టిన ఇళ్లకూ పట్టాలు ఇస్తాం. భద్రాచలం అభివృద్ధికి మా వద్ద కార్యాచరణ ప్రణాళిక ఉందని భట్టి పేర్కొన్నారు. అటు, భద్రాద్రి రాముడిని కూడా కేసీఆర్ మోసం చేశారని.. ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని.. పదేళ్ల పాలనలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని విమర్శించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో పేదలను మోసం చేస్తే.. తాము పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ కమ్యూనిస్టుల మధ్య గతంలో వైరుధ్యాలున్నా నేడు కాంగ్రెస్ సీపీఐ కలసి పనిచేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కేసీఆర్‌ను నమ్మలేదన్నారు. రామాలయం అభివృద్ధిపై మంత్రి తుమ్మల చెప్పారని.. రిటైనింగ్ వాల్ కోసం రూ.500 కోట్లు ఈరోజే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. 92 రోజుల్లోనే గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని మరోసారి స్పష్టం చేశారు. 24 కోట్ల మంది ఆడ బిడ్డలు ఉచిత ప్రయాణం చేశారన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంతో పేదల ఆరోగ్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆడబిడ్డల కన్నీళ్ళు తుడవడానికి సోనియమ్మ ఆలోచనలతో రూ.500 కే గ్యాస్ సిలిండర్‌ను అందజేస్తున్నట్లు చెప్పారు. పేదల ఇళ్లకు కరెంట్ బిల్లులు భారం లేకుండా గృహ జ్యోతి పథకం తీసుకొచ్చామన్నారు. 4 లక్షల 50 వేల ఇళ్లు నిర్మాణం కోసం నేడు ఇందిరమ్మ పథకం ప్రారంభించామన్నారు. వేలాది మంది ఆడ బిడ్డల సమక్షంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించామని తెలిపారు. మీడియా రంగంలో ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల, పొంగులేటి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ , శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యేలు కూనంనేని, తెల్లం వెంకట్రావ్, కోరం కనకయ్య, రాగమయి, జారే ఆదినారాయణ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

దేశ సాంకేతిక విప్లవంలో మహిళలే కీలకం

(మొదటి పేజీ తరువాయి)...

దేశంలో డ్రోన్ సాంకేతికత మరింత విస్తరించనుంది. అసంఖ్యాక అవకాశాలు 'నమో డ్రోన్ దీదీ'లకు లభించనున్నాయి. గత పదేళ్లలో దేశంలోని స్వయం సహాయక బృందాల విస్తరణ అనేది ఓ పరిశోధించదగిన అంశం. అవి మహిళా సాధికారతలో చరిత్ర సృష్టించాయని ప్రధాని పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్షాల తీరును మోదీ తప్పుపట్టారు. నేను మహిళల సాధికారతపై మాట్లాడిన ప్రతిసారీ కాంగ్రెస్ వంటి పార్టీలు అవహేళన చేస్తుంటాయి. మోదీ పథకాలు క్షేత్రస్థాయి అనుభవాలకు లభించిన ఫలితాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం లక్‌పతి దీదీల విజయగాథలను వెల్లడించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బృందాలకు రూ.2,000 కోట్లు మూలధన సహాయ నిధిని అందించారు.

దీంతోపాటు ఈ బృందాలకు రూ.8,000 కోట్లు విలువైన బ్యాంక్ రుణాలను అందించారు.

ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా 1,000 మంది మహిళలకు డ్రోన్లను పంపిణీ చేశారు. ఇప్పటికే వీటి వినియోగంపై వీరికి శిక్షణ ఇచ్చారు. ఈ పథకం కింద దాదాపు 15,000 స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలకు వ్యవసాయంలో వీటి వాడకంపై శిక్షణ ఇవ్వాలన్నది దీని లక్ష్యం. పంట పర్యవేక్షణ, ఎరువుల పిచికారీ, విత్తనాలు వేయటం వంటివి నేర్పిస్తారు.ముచ్చటగా మూడోసారి కేంద్రంలో బీజేపీ సర్కార్ అధికారంలోకి వస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి తానే ప్రధానిగా బాధ్యతలు చేపడతానని.. మహిళలే ప్రాధాన్యతగా పథకాలు తీసుకొస్తామని స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ హయాంలో మహిళల జీవితాలు దుర్భరంగా ఉండేవి. వారికి సాయం చేయడానికి బీజేపీ అన్నివిధాలా సహకరిస్తోంది. మరుగుదొడ్ల ఉపయోగం, శానిటరీ ప్యాడ్‌ల వాడకం, కలప, బొగ్గు వంటి వాటి వల్ల కలిగే దుష్పరిణామాలు, బ్యాంకు ఖాతాల ఆవశ్యకత వంటి అనేక విషయాలను మహిళలకు వివరించాను. ఇలా చేసినందుకు నన్ను కాంగ్రెస్ వంటి పార్టీలు ఎగతాళి చేసి, అవమానించాయి. వివిధ ప్రభుత్వ పథకాల కింద రూ.8 లక్షల కోట్లకుపైగా మహిళలకు పంపిణీ చేశాం. మహిళలకు చిన్నపాటి సాయం చేసినా వారు ఇతరులకు సాయం చేస్తారనేది నా అనుభవంలో తెలుసుకున్నాను. తమ కుటుంబాల కోసం ఆలోచించే రాజకీయ నాయకులు ఈ అంశాల గురించి ఎప్పుడూ అర్థం చేసుకోలేరు' అని మోదీ విమర్శించారు. 'సశక్త్ నారీ–విక్షిత్ భారత్' కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక బృందాలకు బ్యాంకు రుణాలుగా దాదాపు రూ.8,000 కోట్లను మోదీ పంపిణీ చేశారు.

అభివృద్ధికి నిదర్శనం.. పులివెందుల పట్టణం

(మొదటి పేజీ తరువాయి)...

హాస్పిటల్, మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, బాయ్స్, గర్ల్స్ హాస్టల్ భవనాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మెడికల్ కళాశాల ప్రాంగణంలో ప్రధానంగా ఓపిడి బ్లాక్, ఐపీడి బ్లాక్, 24/7 అక్యూట్ కేర్ బ్లాక్ భవనాలు ఉన్నాయి.2) పులివెందుల మైన్స్ సమీపంలో బనానా ప్రాసెసింగ్ యూనిట్ వద్ద.. రూ. 20.15 కోట్ల (రాష్ట్ర ప్రభుత్వం, పాడా నిధులతో) వ్యయంతో జిల్లాకే తలమానికంగా, అత్యాధునిక సాంకేతిక, సదుపాయాలతో 5 ఎకరాల్లో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ బనానా ప్యాక్ హౌస్ పులివెందుల మార్కెట్ కమిటీ భవనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇందులో 600 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యమున్న నాలుగు కోల్డ్ రూములు, 126 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఆరు ప్రీ కూలింగ్ ఛాంబర్లు, లేబర్ క్వార్టర్స్, మిషనరీ రూమ్స్, 60 మెట్రిక్ టన్నుల వేయింగ్ బ్రిడ్జితో పాటు.. బనానా, స్వీట్ లైం కు సంబంధించి వేర్వేరుగా నాలుగు గ్రేడింగ్, క్లినింగ్, ప్యాకింగ్ లైన్స్ ఏర్పాటు చేయడం జరిగింది.3) పులివెందుల పట్టణంలో 2.79 ఎకరాల్లో రూ.38.15 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ (రూ.10కోట్లు), పాడా (రూ.28 కోట్లు) నిధులతో అత్యాధునిక హంగులతో నిర్మించిన డా.వైఎస్ఆర్ మినీ సెక్రెటేరియేట్ కాంప్లెక్స్ భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇందులో గ్రౌండ్ ఫ్లోర్ లో ఆర్డీవో, స్పందన హాల్, అగ్రికల్చర్, పే/అకౌంట్స్, సబ్ ట్రెజరీ, 3కాన్ఫరెన్స్ హాళ్లు, రెండు టాయిలెట్ బ్లాక్స్ ఏర్పాటు చేశారు. ఫస్ట్ ఫ్లోర్‌లో పాడా ఆఫీస్, పీఆర్, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ కార్యాలయాలు, సీడీపీవో కార్యాలయం, రెండు కాన్ఫరెన్స్ హాళ్లు, రెండు టాయిలెట్ బ్లాకులు ఉన్నాయి.4) పులివెందుల పట్టణ నడిబొడ్డున రూ.70 లక్షల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన వైఎస్ఆర్ జంక్షన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇందులో ప్రధానంగా సర్వాంగ సుందరంగా ఆకర్షనీయంగా ఏర్పాటు చేసిన ల్యాండ్ స్కేప్ మధ్యలో చూపరులను ఆకట్టుకునేలా డా.వైఎస్ఆర్ విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగింది.5) పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్ట్ లో భాగంగా... రూ. 11.04 కోట్లతో (రాష్ట్ర ప్రభుత్వం ఏపీఎస్పీడిసిఎల్ నిధులు) అభివృద్ధి చేసిన సెంట్రల్ బౌలే వార్డుకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. వైఎస్ఆర్ జంక్షన్ కు 500 మీటర్ల దూరంలో అభివృద్ధి చేసిన ఈ మార్గంలో.. అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్, రోడ్డుకు ఇరువైపులా 3 మీటర్ల ఫుట్ పాత్, 2.25 మీటర్ల సీటింగ్ ఏరియా, బెంచిలు, 3 మీటర్ల పార్కింగ్ ఏరియా, స్టోన్ బొల్లార్డ్స్, రోడ్డుకు ఇరువైపులా నగిషీలతో తయారైన విద్యుత్ దీపాలు, పూల కుండీల ఏర్పాటుతో.. 6 మీటర్ల బిటి క్యారేజ్ వే వంటి ప్రత్యేకతలు పులివెందుల పట్టణ సరికొత్త జీవనశైలికి నాంది కానున్నాయి.6) పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్టులో భాగంగా.. రూ. 20.69 కోట్లతో అధునాతన

వసతులతో 4595 చదరపు మీటర్లలో అధునాతన వసతులతో నిర్మించిన వైఎస్ జయమ్మ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ భావన సముదాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇందులో గ్రౌండ్ ఫ్లోర్‌లో 58 షాపులు, మొదటి ఫ్లోర్‌లో 32 షాపులతో పాటు.. టాయిలెట్ బ్లాకులను ఏర్పాటు చేశారు. పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్టులో భాగంగా.. పట్టణ నడిబొడ్డున రూ.80 లక్షల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన గాంధీ జంక్షన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సర్కిల్ లో అత్యంత సుందరంగా, జీవకళ ఉట్టి పడేలా ఆకర్షనీయంగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహం, చుట్టూ పూలమొక్కలతో ల్యాండ్ స్కేప్, లైటింగ్స్ పులివెందుల పట్టణానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.8) పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్టులో భాగంగా.. రూ.65.99 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో 100 ఎకరాల్లో ఏర్పాటు చేసిన డా. వైఎస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఇందులో.. ఎంట్రన్స్ ఎ÷–లాజా, ఎంట్రన్స్ వాటర్ ఫౌంటెన్, 'ఐ లవ్ పులివెందుల' ఎలివేటెడ్ స్టెప్స్, ఓ.ఏ.టి. ఏరియా, బ్రిడ్జి, మ్యూజికల్ లేజర్ ఫౌంటెన్, మేజ్ గార్డెన్, కిడ్స్ ప్లే ఏరియా, కనెక్టింగ్ బ్రిడ్జి, ఐస్ ల్యాండ్ –స్టోన్ గజాబొ, గజాబొ పార్క్, పెర్గోలా, బోటింగ్ జెట్టీ, అర్బన్ ఫారెస్ట్ తదితర ప్రత్యేక సదుపాయాలు పులివెందుల పట్టణ వాసులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందివ్వనున్నాయి.9) పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా.. ప్రయివేట్ పార్ట్నర్ ఆధ్వర్యంలో.. రూ.175 కోట్ల పెట్టుబడితో 16.63 ఎకరాల్లో నిర్మించిన.. రెడీమేడ్ సూట్స్, వస్త్ర ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన, పేరెన్నికగన్న 'ఆదిత్య బిర్లా యూనిట్' ను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారభించారు. ఈ పరిశ్రమ స్థాపనతో 2100 మందికి ఉద్యోగావకాశాలు అందనున్నాయి. ఇప్పటికే 500 మంది ఉద్యోగాలను కూడా పొందారు.10) ఇడుపులపాయ ఎస్టేట్ లో రూ.39.13 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ, పాడా నిధులతో 16 ఎకరాల్లో నిర్మించిన డా. వైఎస్ఆర్ మెమోరియల్ పార్క్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఇప్పటికే పరిసర అందాలు, నెమళ్ల పార్కు, పచ్చదనంతో పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్న ఇడుపులపాయ ఎస్టేట్.. నూతనంగా ఏర్పాటు చేసిన డా. వైఎస్ఆర్ మెమోరియల్ పార్క్ తో మరింత పర్యాటక శోభను సంతరించుకుంది. ఇందులో 48 అడుగుల వైఎస్ఆర్ విగ్రహం, ఆడియో విజువల్ బ్లాక్, ఫోటో గ్యాలరీ, ఎంట్రన్స్ బ్లాక్, పెవిలియన్ బ్లాక్ లతో పాటు.. చిల్డ్రన్ పార్క్, డిపేక్షన్స్, ట్రాపికల్ గార్డెన్ లోటస్ పాండ్, స్టెప్పుడ్ గార్డెన్, ఫ్లోరల్ పార్క్, స్టోన్ గాజెబోస్, పాదయాత్రకు సంబందించిన 21 విగ్రహాల సమూహం, 3 టాయిలెట్ బ్లాకులు పర్యాటకులకు సంతృప్తి స్థాయిలో ఆహ్లాదాన్ని, ఆనందాన్ని, సంతోషాన్ని అందివ్వనున్నాయి.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఈ రోజు తన సొంత గడ్డపై ముఖ్యమంత్రిగా మీ అందరిముందు నిలుచున్నానంటే.. మీ అందరి అభిమానం, ఆశీస్సులు, దీవెనలే' అన్నారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి.. పులివెందులలో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతోందన్నారు. పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి అనేది అనంతం అని.. కాలానుగుణంగా అభివృద్ధి కొనసాగుతూనే ఉంటుందన్నారు. సొంతగడ్డపై మమకారం ఎప్పటికీ తీరిపోయేది కాదన్నారు. ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాలన్నింటిలోను.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పాల్గొనగా.. జిల్లా ఎస్పి సిద్దార్థ్ కౌశల్, జాయింట్ కలెక్టర్ గణేశ్ కుమార్, కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవోలు అన్ని కార్యక్రమాలను ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేశారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ అవినాష్ రెడ్డిలతో పాటు.. వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఎం. టి.కృష్ణబాబు, పాడ ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, స్థానిక నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల కార్మికుల ఆందోళన

(ప్రజాతీర్పు ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల)
కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై చేనేత కార్మికుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. తాజాగా బతుకమ్మ చీరలఆర్డర్లు, పెండింగ్ బకాయిలు రూ.200 కోట్లు వెంటనే విడుదల చేసి.. మరమగ్గాల కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ.. సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. కాంగ్రెస్ సర్కారు బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వకుండా నేతన్నల పొట్టగొడుతున్నదని మండిపడ్డారు. నిధులు విడుదల చేసే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆందోళన కారులను పోలీసులు అరెస్ట్ చేశారు.

స్విమ్స్ ఆసుపత్రిలో 479 నర్స్ పోస్టుల భర్తీ

టిటిడి విద్యాసంస్థల్లో నేరుగా హాస్టల్ వసతి
రూ. 1.88 కోట్లతో పిఏసీ అభివృద్ధి పనులకు నిధులు
రూ.14 కోట్లతో ఉద్యోగస్థుల ససతి సముదాయాల అభివృద్ధి
టిటిడి బోర్డు సమావేశంలో కీలక నిర్ణయాలు

(ప్రజాతీర్పు ప్రతినిధి, తిరుమల)
తిరుమలలో సమావేశమైన టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. స్విమ్స్ ఆసుపత్రిలో 479 నర్స్ పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది. టీటీడీ విద్యాసంస్థల్లో ఎలాంటి సిపార్సు లేకుండా హాస్టల్ వసతి కల్పించేలా ఏర్పాట్లు చేయబోతోంది. నూతన హాస్టల్ భవన నిర్మాణాలకు పాలకమండలి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేసే విషయంలో 2014 ఏడాదిని కట్ ఆఫ్ ఇయర్‌గా పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. దీనిపై ప్రభుత్వాన్ని కోరేందుకు తీర్మానం చేశారు. కోర్టు చిక్కులు లేకుండా పక్రియను పూర్తి చేసేలా ఈ నిర్ణయం తీసుకున్నారు. రూ. 1.88 కోట్లతో పిఏసీ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించింది టీటీడీ పాలకమండలి. రూ. 1.50 కోట్లతో మిగిలిన ఔటర్ ఫెన్సింగ్ ఏర్పాటకు ఆమోదం తెలిపింది. రూ.14 కోట్లతో ఉద్యోగస్థుల ససతి సముదాయాల అభివృద్ధికి ఆమోదించింది. తిరుపతి గోవింద రాజస్వామి ఆలయంలోని భాస్యకారుల సన్నిధిలోని మకర తోరణానికి, పార్థ సారథి స్వామి, కళ్యాణ వెంకటేశ్వర స్వామి బంగారు అభరణాల బంగారు పూత పూయాలని నిర్ణయించింది. టీటీడీ ఐటీ సేవ విభాగంలో టెక్ రీప్లేస్‌మెంట్ కోసం రూ. 12 కోట్లు నిధులు కేటాయించింది. ఐదేళ్ల పాటు నిర్వహణ కోసం ఈ నిధులు వినియోగించనున్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా టీటీడీ ఆధ్వర్యంలో ఉన్న ఆలయాల్లో అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. ఘాట్ రోడ్డులో మరణించిన ఏథిరాజ నరసింహ కుటుంబానికి రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేసియా ప్రకటించారు. నో ఫ్లయింగ్ జోన్‌గా తిరుమలను ఇచ్చే పరిస్థితి లేదని సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీ తేల్చి చెప్పిందని సమావేశంలో భూమన కరుణాకర్ రెడ్డి తెలియజేశారు.

స్వామి సన్నిధిలోనే భట్టికి అవమానం

సిఎం రేవంత్ క్షమాపణలు చెప్పాల్సిందే
ఎమ్మెల్సీ కవిత డిమాండ్

(ప్రజాతీర్పు ప్రతినిధి, నల్లగొండ)
సీఎం రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖను అవమానించారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఇది చాలా దౌర్భాగ్యమని.. సీఎం వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ఆమె సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ లో పూలే విగ్రహం పెట్టాలని స్పీకర్‌కు వినతిపత్రం ఇస్తే ఆనాడు కూడా దళితుడుకి వినతిపత్రం ఇచ్చారని రేవంత్ అవమానించారని గుర్తు చేశారు. అప్పుడు ఓపికపట్టామని.. ఇవాళ సాక్షాత్తు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా భట్టి విక్రమార్కను అవమానించారన్నారు. సీఎం వెంటనే భట్టి విక్రమార్క, కొండా సురేఖలకు క్షమాపణలు చెప్పాలన్నారు. ఇవాళ మహిళలకు 47శాతం రిజర్వేషన్లతో ఉద్యోగాలు ఇచ్చామని రేవంత్‌రెడ్డి అబద్దాలు చెప్పారన్నారు. గురుకులాల్లో 85శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఆనాడు కేసీఆర్ జీవో ఇచ్చారని.. దాన్ని కాంగ్రెస్ తీసివేసిందన్నారు. సీఎం చెప్పేవన్నీ అబద్దాలేనని.. యువతను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. విద్యార్థులను మోసం చేయొద్దని.. బీసీలకు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందు కోసమే రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కులగణన విషయంలో కాలయాపన చేయొద్దని.. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనన్నారు. ఖచ్చితంగా లోకల్ బాడీ ఎన్నికలకు ముందే 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. అందరికీ అండగా తాము అండగా ఉంటామని.. జై భీం.. జై బీసీ, జై పూలే నినాదంతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు.

రామానాయుడు స్టూడియో భూముల అమ్మకం

(ప్రజాతీర్పు ప్రతినిధి, న్యూఢిల్లీ)
విశాఖ రామానాయుడు స్టూడియోపై సుప్రీంకోర్టు స్టే పొడిగించింది. ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. స్టూడియో భూముల అమ్మకాలపై సుప్రీంకోర్టులో సోమవారం నాడు విచారణ జరిగింది. విచారణలో భాగంగా స్టూడియో భూముల అమ్మకాలపై పలు అంశాలను కోర్టు దృష్టికి పిటీషనర్లు తీసుకువచ్చారు. వాదనలు విన్న అనంతరం స్టూడియో భూముల అమ్మకాలపై స్టేను పొడిగించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది. రామానాయుడు స్టూడియోకి ఇచ్చిన భూముల అమ్మకానికి ఏపీ ప్రభుత్వం ప్రయత్నాలపై గతంలో సుప్రీం స్టే విధించింది. రామానాయుడు స్టూడియో భూములపై ఏపీ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌పై సమాధానమిచ్చేందుకు సమయం కావాలని పిటీషనర్ వెలగపూడి తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అంతవరకూ గతంలో ఇచ్చిన స్టేని కొనసాగించాలని కూడా పిటీషనర్ వెలగపూడి కోరారు. వెలగపూడి అభ్యర్థనను జస్టిస్ అభయ్ ఓకా నేతృత్వంలోని ధర్మాసనం అంగీకరించింది.

ఇందిరమ్మ సాయంలో ఎస్సీ,ఎస్టీలకు ప్రత్యేక సాయం

వారికి అదనంగా మరో లక్ష ఇవ్వనున్న ప్రభుత్వం
6లక్షల సాయం అందిస్తామన్న భట్టి

(ప్రజాతీర్పు ప్రతినిధి, భద్రాచలం)
పేదల సొంతింటి కలను నిజం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. సోమవారం 'ఇందిరమ్మ ఇళ్ల పథకం'ను సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలంలో ప్రారంభించారు. ఈ పథకం కింద అర్హులకు ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందించనుంది. కాగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమరో గుడ్ న్యూస్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా దళితులు, గిరిజనులకు మరో రూ.లక్ష అదనంగా.. ఇంటి నిర్మాణానికి మొత్తం రూ.6 లక్షలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. భద్రాద్రి రామయ్య సన్నిధిలో ఇళ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని.. ప్రతీ నియోజకవర్గానికి 3,500 చొప్పున అర్హులందరికీ ఇళ్లు రాబోతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లుగా ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. 'రాష్ట్ర ప్రజల బాధ చూసే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించింది. ఇచ్చిన హామిలను 90 రోజుల్లోగా అమలు చేస్తున్నాం. సొంతింటి కల సాకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారు. ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించాం.' అని భట్టి పేర్కొన్నారు. భద్రాచలం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక తయారు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఆలయ అభివృద్ధికి నిధులు ఇచ్చిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్ల నిధులు ఇస్తామని చెప్పి.. మోసం చేశారని మండిపడ్డారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరుతో పేదలను మోసం చేశారని ధ్వజమెత్తారు. గోదావరిపై వంతెన, మంచినీటి సదుపాయం, భద్రాచలం అభివృద్ధికి పూర్తి స్థాయిలో చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. అలాగే, గత ప్రభుత్వాలు నిర్మించిన ఇళ్లకు సైతం త్వరలోనే పట్టాలిస్తామని అన్నారు. నలుగు విడుతల్లో సాయం అందిస్తామని అన్నారు.

ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడించాల్సిందే

నేడే ఇసికి అందచేయాలని ఎస్.బి.ఐ.కి సుప్రీం ఆదేశాలు
మరింత గడువు ఇవ్వాలన్న
అభ్యర్ధనను తోసిపుచ్చిన ధర్మాసనం

(ప్రజాతీర్పు ప్రతినిధి, న్యూఢిల్లీ)
ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడికి భారతీయ స్టేట్ బ్యాంకు ఎస్‌బీఐకి అదనపు గడువు ఇవ్వలేమని సుప్రీం తేల్చిచెప్పింది. మంగళవారంలోగా వెల్లడించాల్సిదేనని స్పష్టం చేసింది అదనపు సమయం కోరడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మార్చి 12లోగా విరాళాల వివరాలు వెల్లడించాలని ఆదేశించింది. ఈ మేరకు బ్యాంకు చేసిన అభ్యర్థనను తోసిపుచ్చింది. అలాగే ఆ సమాచారాన్ని మార్చి 15 సాయంత్రం 5 గంటల్లోగా బహిర్గతపర్చాలని ఈసీకి స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడి చేయడానికి గడువును జూన్ 30 వరకూ పొడిగించాలంటూ ఎస్‌బీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం సోమవారం విచారణ జరిపింది. రాజకీయ పార్టీలకు రహస్యంగా నిధులు అందించడానికి వీలు కల్పించే ఎన్నికల బాండ్ల పథకాన్ని గత నెల 15న సుప్రీంకోర్టు రద్దు చేసిన సంగతి తెలిసిందే. వాటి ద్వారా పార్టీలకు అందిన సొమ్ము, ఇచ్చిన దాతల వివరాలను ఈ నెల 6లోగా ఎన్నికల సంఘానికి అందించాలని నాడు ఎస్‌బీఐని ధర్మాసనం ఆదేశించింది. ఈ క్రమంలో మరింత గడువు కావాలంటూ ఎస్‌బీఐ సుప్రీంను ఆశ్రయించింది. దాతలు, గ్రహీతల వివరాలను వేర్వేరుగా భద్రపర్చామని, వాటిని మ్యాచ్ చేసి వివరాలను ఇచ్చేందుకు మరింత సమయం కావాలని బ్యాంకు తరఫు న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తాజాగా విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఎస్‌బీఐ తీరుపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. 'గత నెల ఇచ్చిన తీర్పు ప్రకారం విరాళాల వివరాలు వెల్లడించాలని మేం ఆదేశించాం. మీరు ఇలా అదనపు సమయం కోరుతూ మా దగ్గరకు రావడం చాలా తీవ్రమైన విషయం. మా తీర్పు స్పష్టంగా ఉంది. ఏ దాత నుంచి ఏ గ్రహీత ఎంత తీసుకున్నారన్న వివరాలను మ్యాచ్ చేసి మేం చెప్పమనలేదు. ఎన్ని బాండ్లను జారీ చేశారన్న వివరాలను ఉన్నది ఉన్నట్లుగా ఈసీకి ఇవ్వమని ఆదేశించాం. గత 26 రోజులుగా దీనిపై మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు.

ఆ సమాచారమేదీ మీరు చెప్పలేదు. మార్చి 12 సాయంత్రం పనిగంటలు ముగిసేలోగా దాతల వివరాలను మీరు ఈసీకి అందజేయాల్సిందే' అని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. అనంతరం ఆ వివరాలను బహిర్గతపర్చాలని ఈసీకి సూచించింది. బాండ్ల వివరాలు తెలియజేసేందుకు తాము మరింత సమయం ఇవ్వాలని ఎస్బీఐ తరఫున హరీష్ సాల్వే వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ డివై చంద్రచూడ్‌తో కూడిన ధర్మాసనం తిరస్కరించింది. రేపు ఈసీకి సమర్పించాలని, 15వ తేదీ లోపు సాయంత్రం 5 గంటల్లోపు ఎన్నికల సంఘం వెబ్ సైట్‌లో వివరాలు అప్ లోడ్ చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎస్బీఐ బాండ్ల విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఎస్బీఐకి చెంప పెట్టు లాంటిదని సీనియర్ అడ్వకేట్ ప్రశాంత్ భూషణ్ అభిప్రాయ పడ్డారు. కోర్టు ఉత్తర్వులకు సంబంధించి ఎస్బీఐ చైర్మన్ అఫిడవిట్ ఫైల్ చేయాలని కోరారు. కోర్టు ఉత్తర్వులు పాటించకకుంటే ధిక్కరణ చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. 2019 ఏప్రిల్ 12వ తేదీతో ఉన్న ఎలక్టోరల్ బాండ్ల వివరాలను ఎస్బీఐ తెలియజేయాల్సి ఉంది. ఎలక్టోరల్ బాండ్ కొనుగోలు చేసిన తేదీ, పేరు, బాండ్ విలువ, బాండ్ రిడీమ్ చేసుకున్న పార్టీ వివరాలు, తేదీ వెల్లడించాల్సి ఉంది. అందుకోసం ఎస్బీఐ సమయం కోరగా, సుప్రీం కోర్టు నిరాకరించింది

సికింద్రాబాద్-విశాఖపట్టణం మధ్య మరో వందేభారత్

నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ

(ప్రజాతీర్పు ప్రతినిధి, న్యూఢిల్లీ)
దేశంలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలోనే 12న మంగళవారం దేశవ్యాప్తంగా రూ.85,000 కోట్ల విలువైన 6 వేల ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. దీంతోపాటు దేశంలోని వివిధ స్టేషన్ల మధ్య 10 కొత్త వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. అయితే వీటిలో మన తెలుగు రాష్ట్రాల్లోని సికింద్రాబాద్-విశాఖపట్టణం మధ్య నడవనున్న రెండో వందే భారత్ రైలును కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ఇది రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రారంభంకానున్న మూడో వందే భారత్ రైలు కావడం విశేషం. ఈ ట్రైన్ ఈనెల 13 నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. ఈ రైలు వారానికి ఆరు రోజులు నడుస్తుంది. గురువారం మినహా, రెండు తెలుగు రాష్ట్రాలన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య మెరుగైన కనెక్టివిటీని అందించనుంది. రైలు నంబర్ 20707 ట్రైన్ సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్ నుంచి ఉదయం 05:05 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 01:50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మరో రైలు నంబర్ 20708 ట్రైన్ విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ విశాఖపట్నం నుంచి మధ్యాహ్నం 02:35 గంటలకు బయలుదేరి రాత్రి 11:20 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ వందే భారత్ రైలుతో పాటుగా 55 వన్ స్టేషన్-వన్ ప్రొడక్ట్ స్టాల్స్, 3 పీఎం గతిశక్తి కార్గో టెర్మినల్స్, 4 గూడ్స్ షెడ్స్, ఒక పీఎం జన్‌ఔషధీ కేంద్రం, 2 రైల్ కోచ్ రెస్టారెంట్లను ప్రధాని ప్రారంభించనున్నారు. దీంతోపాటు కాజీపేట్- బల్లార్షా, కాజీపేట్- విజయవాడ మధ్యన నిర్మిస్తున్న మూడో లైన్‌లో రెండు మార్గాల్లోని రెండు సెక్షన్లలో పూర్తయిన ట్రాక్‌లను ప్రారంభించనున్నారు. అయితే తెలుగు రాష్ట్రాల్లో పలు పనుల ప్రారంభం సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ(పనీటతి), రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లకు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎపిలో రోడ్ల అభివృద్ధికి పెద్దపీట

మోడీతోనే అభివృద్ధి సాధ్యమన్న పురందేశ్వరి

5/33-9- యపాటివారివీధి, సీతారాంపురం, విజయ

(ప్రజాతీర్పు ప్రతినిధి, విజయవాడ)
భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా చూడాలన్నదే ప్రధాని మోదీకల అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. ఏపీలో రూ.29,395 కోట్లతో నిర్మించిన 1134 కిలో మీటర్ల నేషనల్ హైవేలను వర్చువల్ ద్వారా ప్రధాని మోదీ సోమవారం నాడు ప్రారంభించారు. ఇందులో భాగంగా విజయవాడలో జరిగిన రాష్ట్ర పార్టీ చీఫ్ పురంధేశ్వరి, సత్యకుమార్, సీఎం రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ బీజేపీ చీఫ్ మాట్లాడుతూ.. ఏపీలో రోడ్లు వేయడం వలన ఆర్థికాభివృద్ధికి ఎంతో దోహద పడుతుందన్నారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక అభివృద్ధిలో 11 నుంచి 5వ స్థానానికి ఎదిగామన్నారు. అందరిని ప్రగతి పథంలో నడిపిస్తూ.. భారత దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. రోడ్డు మార్గం, రైలు మార్గం, విమాన మార్గాలు అభివృద్ధి జరిగితే దేశం ఆభివృద్ధి జరుగుతుందన్నారు. 2014 ముందు రోజుకు 13 కిలోమీటర్ల మేర రోడ్లు వేసే వారని.. ఇప్పుడు రోడ్లు వేయడంలో వేగం పెరిగిందన్నారు. దేశ అభివృద్ధి అనేది నరేంద్ర మోదీతోనే సాధ్యమని స్పష్టం చేశారు.

వివేకా హత్య కేసులో కీలక పరిణామం

దేవిరెడ్డికి షరతులతో బెయిల్ మంజూరు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)
మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో కీలక నిందితుడు దేవిరెడ్డి శివశంకర్ రెడ్డికి బెయిల్ మంజూరు అయ్యింది. దేవిరెడ్డికి తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రెండు లక్షల పూచీకత్తు సమర్పించాలని ధర్మాసనం ఆదేశించింది. ప్రతి సోమవారం సీబీఎస్ పోలీస్ స్టేషన్ ముందు హాజరుకావాలని తెలిపింది. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రవేశించొద్దని హైకోర్టు షరతు విధించింది. వీటితో పాటు దేవిరెడ్డి పాస్‌పోర్ట్‌ను సరెండర్ చేయాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో మంగళవారం దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి జైలు నుంచి విడుదలయ్యే అవకాశం ఉంది.

రాష్ట్ర విద్యుత్ వినియోగదారులకు గుడ్ న్యూస్

విద్యుత్ ఛార్జీల పెంపు లేదు
గతేడాది వసూలు చేసిన ఛార్జీలే ఈ ఏడాదీ వర్తింపు..
వినియోగదారులపై భారం లేకుండా టారిఫ్ రూపకల్పన..
సగ్గు బియ్యం తయారీ మిల్లులకు, పౌల్ట్రీ ప్లాంట్లకు ఉపశమనం..
రూ.13,589.18 కోట్ల సబ్సిడీ భారాన్ని భరించనున్న రాష్ట్ర ప్రభుత్వం
ఏపీఈఆర్సీ ఛైర్మన్ జస్టిస్ సి.వి. నాగార్జున రెడ్డి

విద్యుత్ నియంత్రణ మండలి (APE
Justice C.V. Nagarjuna Reddy
Chairman - APERC

(ప్రజాతీర్పు ప్రతినిధి, విజయవాడ)
రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులపై ఎలాంటి ఛార్జీల భారం లేకుండా కొత్త టారిఫ్ ను రూపొందించడం జరిగిందని ఏపీఈఆర్సీ ఛైర్మన్ జస్టిస్ సి.వి. నాగార్జున రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన విద్యుత్ టారిఫ్‌ను సోమవారం విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ సమగ్ర జలవనరుల నిర్వహణ,రైతుశిక్షణ కేంద్రం నందు జస్టిస్ సి.వి. నాగార్జున రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ సి.వి. నాగార్జునరెడ్డి మాట్లాడుతూ.. చట్టప్రకారం టారిఫ్ రూపకల్పన జరిగిందని, ఇందులో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి అభ్యంతరాలు, సూచనలు కూడా స్వీకరించామన్నారు. ఇంధన ధరల అంచనాలకు, వాస్తవికతకు తేడా ఉంటుందని, అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ కొనుగోలుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వార్షిక ఆదాయ అవసరాల నిమిత్తం ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్ డిస్కమ్‌లు రూ.56,573.03 కోట్లకు ప్రతిపాదనలు పంపగా రూ.56,501.81 కోట్లకు కమిషన్ ఆమోదం తెలిపిందన్నారు. వార్షిక ఆదాయ అంతరం నిమిత్తం ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్ డిస్కమ్‌లు రూ.13,624.67 కోట్లు ప్రతిపాదించగా రూ.15,299.18 కోట్లకు కమిషన్ ఆమోదించిందన్నారు. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి ఈ మూడు డిస్కమ్ లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.13,589.18 కోట్ల మేర సబ్సిడీ అందించనుందన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం సబ్సిడీ క్రింద రూ.3,453.96 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించనుందని తెలిపారు. రిటైల్ సరఫరా ధరలు:రైల్వే ట్రాక్షన్ కు మినహా మరే ఇతర వర్గానికి ఛార్జీల పెంపు లేదన్నారు. ప్రస్తుత ఏడాది రూ.10,135.22 కోట్ల సబ్సిడీతో పోలిస్తే, రాబోయే సంవత్సరానికి మొత్తం రూ.13,589.18 కోట్ల సబ్సిడీ భారాన్ని భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడంతో తద్వారా పంపిణీ సంస్థల ఆదాయ లోటును పూడ్చుకోవడానికి మరియు వినియోగదారులపై ఛార్జీలను పెంచాల్సిన అవసరాన్ని నివారించడంలో ప్రభుత్వం ఎంతో సహకరించిందన్నారు. ఈ చర్య వినియోగదారులపై ఆర్థిక భారాన్ని మరింత తగ్గించడానికి సహాయపడుతుందని తెలిపారు. 2020-21 నుండి రైల్వే ట్రాక్షన్ కు టారిఫ్ లో పెంపుదల లేనందున, వాస్తవ సేవా ఖర్చు మరియు ద్రవ్యోల్బణాన్ని ప్రతిబింబించేలా ఇంధన ఛార్జీలు యూనిట్‌కు రూ.5.50 నుండి రూ.6.50కి పెంచడం జరిగిందన్నారు. అలాగే సగ్గు బియ్యం తయారీ మిల్లులకు, పౌల్ట్రీ ప్లాంట్లకు విద్యుత్ నియంత్రణ కమిషన్ కొంత మేర ఉపశమనం కలిగించిందని, సగ్గు బియ్యం మిల్లులను సీజనల్ పరిశ్రమల విభాగంలో చేర్చడం జరిగిందని పేర్కొన్నారు. పౌల్ట్రీ క్షేత్రాల కార్యకలాపాలకు అనుబంధంగా ఉన్న వారి కార్యాలయం మరియు సిబ్బంది క్వార్టర్స్ వినియోగాన్ని పరిగణించడానికి మొత్తం వినియోగంలో 5 శాతం బిల్లింగ్ వరకు పౌల్ట్రీ కేటగిరి క్రిందనే అనుమతించ బడతాయన్నారు. కమిషన్ ప్రకటించిన ఈ వెసులుబాటు వలన విద్యుత్ వాడకం దుర్వినియోగాల కింద డీపీఈ/ విజిలెన్స్ కేసులను బుక్ చేయడం నుండి వారికి ఉపశమనం లభిస్తుందన్నారు. ఏపీటెల్ ఉత్తర్వుల ప్రకారం గ్రిడ్ సపోర్ట్ ఛార్జీలు క్యాప్టివ్ విద్యుత్ కేంద్రాలలో స్థానికంగా ఉన్న లోడ్ వరకు మాత్రమే పరిమితం చేయబడ్డాయన్నారు. విద్యుత్ చట్టం 2003 మరియు ఇంధన పరిరక్షణ చట్టం సవరణల ప్రకారం ఏ వినియోగదారుడికి ఎలాంటి అవాంతరాలు లేకుండా నేరుగా డిస్కమ్ నుండి గ్రీన్ ఎనర్జీని సేకరించేందుకు వీలుగా కేటగిరీ టారిఫ్ పై గ్రీన్ టారిఫ్ ప్రీమియం ను, రూ.0.75/యూనిట్ గా నిర్ణయించామన్నారు. విద్యుత్ వాహన ఛార్జింగ్ స్టేషన్లకు, డిస్కమ్‌లు అందించే విద్యుత్ రేటును విద్యుత్ సేవా ఖర్చు (కాస్ట్ ఆఫ్ సర్వీస్) స్థాయికి పెంచాలని డిస్కంలు చేసిన ప్రతిపాదన ఆమోదించలేదని, విద్యుత్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించేందుకు వాటి టారిఫ్ ను యధాతథంగా డిమాండ్ ఛార్జీలు లేకుండా, యూనిట్ కు రూ.6.70గా నిర్దేశిరచామని చెప్పారు. టారిఫ్ ఉత్తర్వులో పంపిణీ సంస్థలకు ఇవ్వబడిన ముఖ్యమైన మార్గదర్శకాలు: ఉచిత వ్యవసాయ విద్యుత్ కేటగిరీ కింద, ఫీడర్ వారీ వ్యవసాయ విక్రయాలను వారి వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచాలని డిస్కమ్‌లను కమిషన్ ఆదేశించిందన్నారు. వ్యవసాయ వినియోగదారులకు సబ్సిడీ చెల్లింపు ఆలస్యమయ్యే అంశాల్లో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ (ఓక్షఖ) జారీ చేసిన ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలను డిస్కమ్‌లు అనుసరించాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా గౌరవించాలని అభ్యర్థించడం జరిగిందని జస్టిస్ సి.వి. నాగార్జునరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఈఆర్సీ సభ్యులు ఠాకూర్ రామసింగ్, పి.వెంకట రామరెడ్డి, ఏపీజెన్‌కో ఎండీ కె.వి.ఎన్. చక్రధర్ బాబు, సీపీడీసీఎల్ సీఎండీ కె.సంతోష్ రావు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

2024-2025 ఆర్థిక సంవత్సరమునకు రిటై సరఫరా ధరలు విడుదల
జలవనరుల నిర్వహణ
శిక్షణ కేంద్రం
గోపాలరెడ్డి
విజయవాడ
11-03-

భద్రాచలంలో సీఎం రేవంత్ రెడ్డి పూజలు

మంత్రులతో కలిసి పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

భద్రాద్రి కొత్తగూడెం మార్చి 11 (ప్రజా తీర్పు)

భద్రాచలం సీతారామ చంద్రుల స్వామివారిని సీఎం రేవంత్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. సీఎం హెూదాలో తొలిసారిగా భద్రాద్రి వచ్చిన రేవంత్ రెడ్డికి ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి గర్భగుడిలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో కలసి పూజలు చేశారు. స్వామి వారికి సీఎం పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం పండుతులు వేద ఆశీర్వచనం స్వామి వారి ప్రసాదం అందజేశారు. దేవస్థానం ఈవో రమాదేవి స్వామి వారి చిత్రపటాలను అందజేశారు. సీఎం వెంట మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క కొండా సురేఖ, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, మాలోత్ రాందాస్, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ తదితరులు ఉన్నారు.

TELANGANA ANDHRAPRADESH OPEN

ఆత్మరక్షణకు ఆరోగ్యానికి మార్షల్ ఆర్ట్ ఎంతో అవసరం

భద్రాద్రి కొత్తగూడెం మార్చ్ 11 (ప్రజా తీర్పు)

కరాటే విద్యార్థి భద్రాద్రి కొత్తగూడెంలో తెలంగాణ అండ్ ఆంధ్ర ప్రదేశ్ టైక్వాండో ఛాంపియన్షిప్ 2024 జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి పోటీలలో కరాటే ఛాంపియన్షిప్ లో 13 వ నేషనల్ కరాటే టోర్నమెంట్ లో కొత్తగూడెం కు చెందిన విద్యార్థి. పి నిహారిక టీఎస్ డబ్ల్యూ ఏ డి సి అండ్ పి జి (డబ్ల్యూ) సంగారెడ్డి ఎం కం ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని కరాటే లో ఏజ్ వెయిట్ కేటగిరీలో కథ విభాగంలో గోల్డ్ మెడల్ కుమ్మితే భాగంలో గోల్డ్ మెడల్ రెండు స్థానాలు కైవసం చేసుకుంది విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు టైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మొగిలి వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ కమిటీ మెంబర్ పి శ్రీను క్లింట్ రోజ్ మరియమ్మ రాము శిక్షకుడు కరాటే సదానందం సిహెచ్ ఉషారాణి జానకిరామ్ జగన్నాథం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడా సంఘాలు విద్యార్థిని అభినందించారు

ఇదే అసలైన ఉమెన్స్ డే...

హైదరాబాద్ లోని ఈద్ బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందరికంటే బిన్నంగా ఉమెన్స్ డే వేడుకలు సోమవారం జరుపుకున్నారు. ఇటీవలే ఉమెన్స్ డే ముగిసినప్పటికీ ప్రభుత్వం స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయగా...అందులో భాగంగా ఒక్క ఈద్ బజార్ పి. ఎచ్.సి లోనే ఇద్దరు స్టాఫ్ నర్స్ లకు రెగ్యులర్ అయ్యింది. దీంతో ఉమెన్స్ డే పేరుతో సోమవారం వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో బాగంగా ఇద్దరి స్టాఫ్ నర్స్ లను తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లోడాక్టర్ ఠాకూర్ ,పిహెచ్ఎన్ .వి పద్మశ్రీ లు మాట్లాడుతూ అసలైన ఉమెన్స్ డే మా పి.ఎచ్.సి కి ఇదే అన్నారు. ఎన్నాళ్లుగానో రెగ్యులరైస్ కోసం ఎదురుచూస్తున్న వారికోసం ప్రభుత్వం తీసుకున్న సానుకూల నిర్ణయాన్ని అభినందించారు. ఏఎన్ఎంలు పుష్ప, ప్రమీల సలోమి, ఆసియా, స్టాఫ్ నర్స్ బుజ్జి మరియు ఆశా కార్యకర్తలు అన్నపూర్ణ, శ్రీను తదతరులు నూతనంగా రెగ్యులర్ అయినా సిబ్బందిని అభినందించారు. వారిని సన్మానించి కేక్ కట్ చేశారు. వారితో తమ ఆనందాన్ని పంచుకున్నారు.

అక్రమ వెంచర్లపై మున్సిపల్ కౌన్సిల్ గరం గరం

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మున్సిపల్ కౌన్సిల్

అక్రమ లేఔట్ లపై చర్యలు తీసుకోవాలంటూ విజ్ఞప్తి

"ప్రజా తీర్పు" వార్తకు స్పందన

(కోరెం సుధాకర్ రెడ్డి ప్రజాతీర్పు ప్రతినిధి హుజురాబాద్)

హుజురాబాద్ పట్టణం తోపాటు పట్టణ శివారులో జరుగుతున్న అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ప్రజా తీర్పు దినపత్రికలో రెండు రోజుల క్రితం "హుజురాబాద్ లో గుట్టు చప్పుడు కాకుండా రియల్ దందా" శీర్షికన ప్రచురితమైన వార్త స్థానికంగా సంచలన సృష్టించింది. ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అక్రమ రియల్ వ్యాపారానికి మున్సిపాలిటీ మద్దతు ఇస్తోందన్న చర్చ స్థానిక కౌన్సిల్లో చర్చకు తెర లేపింది. ప్రజా తీర్పు దినపత్రికలో వచ్చిన వార్త రాజకీయ వర్గాల్లో రియల్ ఎస్టేట్ వర్గాల్లో మరోవైపు పట్టణ ప్రజల్లో తీవ్రంగా చర్చనీయాంశమైంది. హుజురాబాద్ పట్టణంతో పాటు పట్టణ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ వెంచర్లను రియల్ వ్యాపారులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ కోట్లాది రూపాయల వ్యాపారం చేస్తున్నారు. ఈ వ్యవహారాన్ని ఇటు రెవెన్యూ శాఖ గాని అటు మున్సిపల్ అధికారులు గానీ మరోవైపు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు సిబ్బంది కానీ చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. పరోక్షంగా అధికారులు రియల్ వ్యాపారులకు పూర్తిగా సహకారాలు అందిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అక్రమ రియల్ వెంచర్ల వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా సాగుతోంది. వ్యవసాయ భూములను నివాస భూములుగా కన్వర్షన్ చేసే వ్యవహారంలోనూ డబ్బులు పెద్ద ఎత్తున చేతులు మారుతున్నాయి. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది. రియల్ వెంచర్లలో మున్సిపాలిటీకి రావలసిన భూమి కూడా రావడం లేదు. తద్వారా భవిష్యత్తులో మౌలిక



సదుపాయాల పరంగా ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. నిజానికి రియల్ ఎస్టేట్ రహదారులు విద్యుత్ సౌకర్యం తాగునీటి సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ ఇవేవీ చేయకుండానే రియల్ వ్యాపారులు కోట్లాది రూపాయలు మిగుల్చుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ అక్రమ రియల్ వ్యాపారం చాలా ఏళ్లుగా జరుగుతున్నప్పటికి అధికార యంత్రాంగం పరోక్షంగా పూర్తిగా సహకరిస్తూ వస్తోంది. ఈ రియల్ వ్యాపారులకు ఆయా రాజకీయ పార్టీల అండ ఉందని ప్రచారం కూడా ఉంది. ఒక రియల్ వ్యాపారి మొన్నటిదాకా బీఆర్ఎస్ పార్టీలో ఉండి తన వ్యాపారాలను చక్కదిద్దుకొని నేడు ప్రభుత్వం మారడంతో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ మళ్లీ తిరిగి తన రియల్ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ వస్తున్నాడు. ఈ రియల్ వ్యాపారి ఆడింది ఆట పాడింది పాటగా ప్రభుత్వ కార్యాలయాల్లో చెల్లుబాటు అవుతోంది. ఈ వ్యాపారి ప్రభుత్వ కార్యాలయాలకు వెళితే రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్, మునిసిపల్ అధికారులు తమ సీట్లలో నుండి లేచి వంగి వంగి సలాములు కొడుతూ రాచ మర్యాదలు చేస్తున్నారంటే ఏ విధంగా అధికార యంత్రాంగాన్ని ప్రభావితం చేస్తున్నారన్నది అర్థం చేసుకోవచ్చు. మాకు అధికార పార్టీ అండ ఉంది.. మా ఇష్టం వచ్చినట్టుగా మేము వ్యాపారం చేస్తాం.. సంపాదించుకుంటాం.. అందరూ చూస్తూ కూర్చోవాలి" అనే రీతిలో రియల్ వ్యాపారులు వ్యవహరిస్తున్నారు. ఒక్కో వెంచర్ పై రూ. ఐదు కోట్ల నుండి పది కోట్ల వరకు రియల్ వ్యాపారులు సంపాదిస్తున్నారు.

అక్రమ రియల్ దండపై కఠిన చర్యలు తీసుకోండి

జిల్లా కలెక్టర్‌కు మున్సిపల్ కౌన్సిల్ లేఖ

హుజురాబాద్ పట్టణంతో పాటు పట్టణ శివారు లోని అక్రమ రియల్ ఎస్టేట్ వెంచర్ల పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కౌన్సిల్ జిల్లా కలెక్టర్ ను కోరింది. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు కలెక్టర్ కు లేఖ రాశారు. అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని వెంటనే నిలిపివేయాలని, అనుమతి లేకుండా నిర్వహిస్తున్న వెంచర్ల లోని ప్లాట్లు రిజిస్ట్రేషన్ కాకుండా చూడాలని, ఇప్పటికే విక్రయించిన వెంచర్ల తో పాటు ప్రస్తుతం కొత్తగా ఏర్పాటైన వెంచర్లలో 10% భూమిని మునిసిపాలిటీకి కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని, రోడ్లను ఆక్రమించి చేసిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ను కౌన్సిల్ కోరింది. అక్రమ రియల్ వ్యాపారం బాగోతం స్థానికంగా సంచలనం సృష్టించడంతోపాటు, దీనిపై మున్సిపల్ కౌన్సిల్ స్పందించడం కలెక్టర్కు ఫిర్యాదు చేయడం సర్వత్రా చర్చనీయాంశమైంది. అధికారులు ఈ విషయమై ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే!

ప్రభుత్వం కార్మికులకు వెంటనే ఉపాధి కల్పించాలి

కూరపాటి రమేష్ తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ శేఖర్ మార్చి 11

ప్రస్తుతం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభం వలన ఉపాధి కోల్పోయిన వారందరికీ వెంటనే పని కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సోమవారం సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ మరియు అనుబంధ రంగాల ఆధ్వర్యంలో సిరిసిల్ల కాలేజీ గ్రౌండ్ నుండి ర్యాలీ చేపట్టి అంబేద్కర్ చౌక్ వద్ద పెద్ద ఎత్తున రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ధర్నా చేస్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించి కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ మాట్లాడుతూ సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ మీద ఆధారపడి పని చేస్తున్న కార్మికులకు గత రెండు నెలలుగా ప్రభుత్వం వస్త్ర ఆర్డర్లు ఇవ్వకపోవడం వల్ల పవర్లూమ్ , వైపని , వార్పిన్ ఆసాములు మరియు జాపర్లు , గుమస్తాలతో పాటుగా వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన వారందరికీ ఉపాధి లేకుండా పోయిందని దీనితో కార్మిక కుటుంబాలు పని లేక కుటుంబ పోషణ భారమై ఆర్థిక ఇబ్బందులతో పస్తులు ఉండే పరిస్థితి నెలకొందని ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఉపాధి కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు చేనేత మరియు టెక్స్టైల్ మంత్రికి అధికారులను కలిసి కార్మికులకు ఉపాధి కల్పించాలని సమస్యలను పరిష్కరించాలని గత నెల రోజులుగా వినతిపత్రాలు అందజేసి కార్మికుల గోడును వెల్లబుచ్చిన కూడా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని రాష్ట్ర ప్రభుత్వానికి కార్మికులకు ఉపాధి కల్పించడంలో చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ మరియు ప్రభుత్వ రంగ సంస్థలకు కావలసిన వస్త్రాలను కార్మికుల ద్వారా ఉత్పత్తి

చేయించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉపాధి కల్పించాలని ఉద్యమిస్తే నాయకులను కార్మికులను అరెస్టు చేయడం అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని చెప్పుకొనే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని అక్రమ అరెస్టులు కేసులతో ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు. సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మ షం రమేష్ మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి గారు సిరిసిల్లలో నేతన్నల ఆకలి కేకలను అర్థం చేసుకొని వెంటనే స్పందించి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో పూర్తిస్థాయిలో పని ప్రారంభించి అందరికీ ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని లేకుంటే మార్చి 14వ తేదీన కార్మికులందరితో 24 గంటల పాటు నిరాహార దీక్ష చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ , ఎలిగేటి రాజశేఖర్ , అన్నల్దాస్ గణేష్ , తంగళ్ళపల్లి ఆసాముల సంఘం అధ్యక్షులు గోనె పరశు రాములు పవర్లూమ్ నాయకులు నక్క దేవదాస్ , గుండు రమేష్ వార్పిన్ యూనియన్ నాయకులు సిరిమల్ల సత్యం , ఉడుత రవి వైపని యూనియన్ నాయకులు కుమ్మరి కుంట కిషన్ , ఆడెపు సంపత్ , శ్రీనివాస్ , అశోక్ , కుడిక్యాల కనకయ్య , మోర తిరుపతి , మల్లేశం , సురేష్ , చంద్రకాంత్ , శేఖర్ , రాజమల్లు , సదానందం , రవీందర్ , వేణు , రాజు , సంపత్ , సతీష్ పాల్గొన్నారు.

పద్మశాలి స్మశాన వాటిక అభివృద్ధికై భూమి పూజ

ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ శేఖర్ మార్చి 11

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పద్మశాలి స్మశాలి వాటిక అభివృద్ధికై స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మంజూరు చేయించారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ పనులకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయించిన కేకే మహేందర్ రెడ్డి కి పద్మశాలి సేవా సంఘం కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పద్మశాలి స్మశాన వాటిక లో కరెంటు మోటార్ బోరు బావి కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం ఎంపీపీ పిల్లి రేణుక కిషన్, జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య లు కలిసి సోమవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డిపేట గ్రామ శాఖ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిధర్ రెడ్డి, పందిర్ల శ్రీ నివాస్ గౌడ్, గుర్రపు రాములు,గంట బుచ్చాగౌడ్ , గంట ఆంజనేయులు , రఫీక్, బండారి బాల్ రెడ్డి, మెగి నర్సయ్య , మల్లేశం యాదవ్,రాజ్ కుమార్ , మిరియాల్ కర్ చందు, కనకరాజు, రమేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పందిర్ల పర్శరాములు గౌడ్, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు రాపెల్లి దేవాంతం, ప్రతినిధులు రాపెల్లి అంబదాస్ , సుంకి భాస్కర్ , వనం రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి రాజీనామా చేసిన మాజీ సర్పంచ్

కేటీఆర్ నాకు చిల్లి గవ్వ కూడా ఇయ్యలే సర్పంచ్ వెంకటరెడ్డి

9 సంవత్సరాలు పార్టీ కోసం నా సొంత డబ్బులతో ఖర్చు పెట్టాలి

ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ శేఖర్ మార్చి 11

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి రాజీనామా రాజీనామా చేస్తున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రాజీనామా పత్రాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షునికి సోమవారం పంపినట్లు నేవూరి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ లో క్రియాశీలక రాజకీయాల్లో గత 9 సంవత్సరాలుగా ఆకింత భావంతో పని చేశానని గ్రామ అభివృద్ధికై కేటీఆర్ ను నిధులు ఇవ్వాల్సిందిగా కోరగా ఒక రూపాయి కూడా ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. పార్టీ తరఫున ఏ కార్యక్రమాలు వచ్చిన నా సొంత డబ్బులతోనే ఖర్చు చేశానని సిరిసిల్ల శాసన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై విశ్వాసంతో నమ్మకంతో ఇన్ని రోజులు బిఆర్ఎస్ పార్టీ అబివృద్ధి కోసం పని చేశామన్నారు. తాను రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా అందరికీ సుపరిచితున్ని అయిన నాకు సరైన గుర్తింపు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశాడు. మేజర్ గ్రామపంచాయతీకి అభివృద్ధి చేసేందుకు వ్యక్తిగతంగా చిల్లి గవ్వ పని కూడా కెటిఆర్ తమకు చేయలేదని అన్నారు. అలాగే తన శ్రేయాబిలాషులతో భవిష్యత్ కార్యాచరణ గురించి మాట్లాడి సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ప్రజాసేవచేయడం కోసం ఏ పార్టీలో చేరాలనేది త్వరలో ప్రకటిస్తానని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

బడుగు బలహీన వర్గాల బతుకుల్లో వెలుగు నింపే పార్టీ

జీరో బిల్లు రానివారు ఆందోళన చెందవద్దు, అపోహలు నమ్మవద్దు..

మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి.

ప్రజా తీర్పు ప్రతినిధి రమేష్ ముస్తాబాద్ మార్చి 11

రాజన్న సిరిసిల్ల జిల్లా : ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులను కార్మిక సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్ర గత ప్రభుత్వం చేసింది కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆర్టీసీ కార్మికులను అక్కున చేర్చుకొని వారికి 21% ఫిట్ మెంట్ పెంచింది అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించింది పథకం ప్రారంభించినప్పటి నుంచి 28 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకున్నారు దీనికి ఆర్టిసి ఉద్యోగులు ఎంతో సహకరించారు అందుకే వారికి సకాలంలో జీతాలు చెల్లిస్తూ వారి జీతభత్యాలు పెంచే కార్యక్రమం చేపట్టి వారికి అండగా నిలుస్తుంది కాంగ్రెస్ పార్టీ అన్నారు,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుంది అన్నారు, దాని గురించి నిదర్శనమే ఇప్పటివరకు ఇచ్చిన గ్యారంటీలు అన్నారు, ఉచిత విద్యుత్ పైన కూడా ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తూ ప్రజల్ని అయోమయానికి గురిచేస్తున్నాయి, ప్రజలారా వారి మాటలు నమ్మవద్దు. జీరో కరెంటు బిల్లు రానివారు స్థానికంగా ఉన్న ఎంపీడీవో ఆఫీస్ లో ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్ తీసుకెళ్లి ఇవ్వాలి అన్నారు ఏదైనా సాంకేతికపరమైన సమస్యలు ఉంటేనే జీరో బిల్లు రావడం లేదు ఆ సాంకేతిక సమస్యలను పరిష్కరిం చేందుకు అధికారులు కృషి చేస్తున్నారు అన్నారు, దీనిపై ఎలాంటి అపోహలు వద్దు అన్నారు, అలాగే ఈరోజు ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా కాళీ జాగా ఉన్నవారికి ఐదు లక్షల సహాయం చేసేందుకు నేడు నుంచి ఈ పథకాన్ని అమలు చేస్తు పేదింటి కలను నెరవేర్చ కార్యక్రమం తీసుకునీ బడుగు బలహీన వర్గాల బతుకుల్లో వెలుగు నింపే కార్యక్రమం చేస్తుంది అన్నారు ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు చేయడమే కాంగ్రెస్ పార్టీ నైజం అన్నారు,ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుండం నర్సయ్య పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, ఎంపిటిసి గుండేల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కొండం రాజిరెడ్డి, మిర్యల్కార్ శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర రాములు, కిసాన్ సేల్ మండల అధ్యక్షుడు సారగొండ రామ్ రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ కొండల్ రెడ్డి ఎస్సీ సెల్ బీసీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు, శ్రీల ప్రశాంత్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రంజాన్ నరేష్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఎదునూరి భానుచందర్, మద్దికుంట మొర్రయిపల్లె చికోడ్ కొండాపూర్ గూడెం పోతుగల్ గన్నేవారిపల్లె సేవాలాల్ తండా తేర్లుమద్ది బాదనకల్ గ్రామ శాఖ అధ్యక్షులు కుడుదల కొండయ్య, కుమార్ కొప్పు రమేష్, గాంత రాజు సడిమేల బాలయ్య, ఆనమేని రాజు మల్లేష్ మున్నా నాయక్, శ్రీకాంత్ రాయం రంజిత్ మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి సీనియర్ నాయకులు దీటి నర్సింలు,వేముల సత్యంగౌడ్ దీకొండ దశరథం, డాకూరి మహేందర్ చిట్నేని ఆంజన్ రావు కలగొండ కిషన్ రావు, కనమెని శ్రీనివాస్ రెడ్డి మామిండ్ల ఆంజనేయులు, తుపాకుల శ్రీనివాస్ శీలం రాజనర్సు తోట ధర్మేందర్, యాగండ్ల మల్లేశం బాలసాని శ్రీనివాస్ గౌడ్ సద్ది మధు సూదన్ రెడ్డి, పోతారం నవీన్ గౌడ్ కొట్టూరి నవీన్ సాయి కొండయ్య ముక్క నరసయ్య మాదూరి కిషన్ ఓదెల శ్రీనివాస్ శంకర్ బొప్పా తిరుపతి బొప్పు విష్ణు చందు బొప్ప రమణ పాల్గొన్నారు.

12న ఛలో కరీంనగర్ కధనభేరి బహిరంగ సభ..

సభను విజయవంతం చేద్దాం.

పట్టణ బిఆర్ఎస్ శ్రేణులు

ప్రజా తీర్పు ప్రతినిధి రమేష్ ముస్తాబాద్ మార్చి 11

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు,మంగళవారం రోజున కరీంనగర్ లో జరిగే కధనభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలు,కార్యకర్తలు, నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, పార్టీ నాయకులు మెంగని మనోహర్,మాజీ మండల కో అప్షన్ మెంబర్ అన్వర్, మాజీ సర్పంచ్ సడిమేల ఎల్లం,కంచం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి

సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా

ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ శేఖర్ మార్చి 11

గ్రామపంచాయతీ కార్మికులకు నెలల తరబడి రావలసిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని , కనీస వేతనం అమలు చేయాలని , మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని , ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో సోమవారం తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సిరిసిల్ల లోని ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా చేపట్టి అనంతరం ఆఫీస్ ఇన్చార్జి ఘనరాజ్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ జిల్లాలోని పంచాయితీలలో పనిచేస్తున్న ఉద్యోగ , కార్మికులకు ఒక్కో గ్రామపంచాయతీలో దాదాపు 4 నెలల నుండి 10 నెలల వరకు కూడా జీతాలు బకాయి ఉన్నాయని కార్మికులు వారి కుటుంబాలను పోషించుకోలేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అసలే చాలీచాలని జీతాలతో బతుకుతున్న కార్మికులకు ప్రతినెల జీతాలు ఇవ్వకుండా కార్మికులను ప్రభుత్వాలు శ్రమ దోపిడీ చేస్తున్నాయని ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన పంచాయతీ కార్మికుల జీవితాలు మాత్రం మారడం లేదని మండిపడ్డారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ జీతాలు చెల్లించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని జనాభా ప్రాతిపదికన కార్మికులను నియమించి కార్మికులపై వేధింపులు అక్రమ తొలగింపులు అరికట్టాలని వారాంతపు సెలవులు పండుగ సెలవులు అర్జిత సెలవులు ఇవ్వాలని, తదితర డిమాండ్లు పరిష్కరించేంతవరకు కార్మికులు దశలవారీగా పోరాటాలు కొనసాగిస్తారని మార్చి 21న చలో హైదరాబాద్ పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అన్నాల్దాస్ గణేష్ , లింగంపల్లి కృష్ణవేణి , బుర్ర శ్రీనివాస్ , వర్కోలు మల్లయ్య , శ్రీనివాస్ , నరసయ్య , అంజయ్య , బిక్షపతి , రవీందర్ , నరసయ్య , సురేష్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి కార్మికులు పాల్గొన్నారు.

ముస్తాబాద్ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం..

ప్రజా తీర్పు ప్రతినిధి రమేష్ ముస్తాబాద్ మార్చి 11

రాజన్న సిరిసిల్ల జిల్లా: ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం లో ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపీ జనగామ శరత్ రావు ఆధ్వర్యం లో నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించాలని,అన్నారు, డబుల్ బెడ్ రూమ్ లలో అక్రమ కట్టడాలను, ఆరికట్టాలని అన్నారు, ప్రైవేట్ పాఠశాలల స్కూల్లో యజమానుల పై చర్యలు తీసుకోవాలని, పదవ తరగతి విద్యార్థులకు ఎటువంటి ఒత్తిడి ఇబ్బందులు కలుగకుండా చూడాలని పలు అంశాలను సూచించారు. ఇటీవలే వచ్చిన ఎంపీడీవో భాస్కర్ శర్మ మాట్లాడుతు ప్లాస్టిక్ నివారణపై చర్యలు తీసుకోవాలని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు ఎంపిపీ జనగామ శరత్ రావు ,ఎంపీడీవో భాస్కర్ శర్మ, జడ్పిటిసి గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోండి

ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ శేఖర్ మార్చి 11

ఎల్లారెడ్డి పేట మండలంలోని ఎల్లారెడ్డిపేట, బోప్పపుర్,కోరుట్ల పేట, నారాయణ పూర్ ,సర్వాయి పల్లె ఐదు గ్రామాల రైతులు పండించిన వరి పంటలు పొట్ట దశకు చేరుకున్నాయని, వరి పంటలు పూర్తిస్థాయిలో పండాలి అంటే ప్రస్తుతం సింగ సముద్రంలో ఉన్న 15 ఫీట్ల నీళ్ళు సరిపోవని మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ నుండి ఎగువ మానేర్ లోకి అక్కడి నుండి సింగ సముద్రం లోకి నీటిని విడుదల చేస్తే పంటలు పండుతాయని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన ప్రజావాణి లో జరిగిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమి కి సింగ సముద్రం కనెక్టింగ్ కాలువల చైర్మన్ ఒగ్గు బాలరాజు యాదవ్ వినతి పత్రం అందజేశారు.ఒగ్గు బాలరాజు యాదవ్ అందజేసిన వినతి పత్రం స్వీకరించిన అదనపు జిల్లా కలెక్టర్ గౌతమి ఇట్టి సమస్యను పరిష్కరించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.

రంజాన్ పండుగకు సౌకర్యాలు కల్పించాలి

పీస్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ శేఖర్ మార్చి 11

రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా లోని అన్ని మసీదులు, ఈద్గాల వద్ద సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. రంజాన్ మాసం సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో వివిధ శాఖల అధికారులు, మసీద్, ఈద్గా కమిటీలు, ముస్లిం నాయకులతో సోమవారం పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడారు. రంజాన్ ఉపవాసాల నేపథ్యంలో మసీదులు, ఈద్గాల వద్ద నిత్యం పారిశుధ్య పనులు చేయించాలని, తాగునీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. నమాజ్ చేసే సమయంలో విద్యుత్ సరఫరా లో కోతలు ఉండకూడదని సూచించారు. ఖబ్రస్థాన్ల వద్ద మొరం పాటించాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయించాలని వివరించారు. పట్టణాల్లో మున్సిపల్, గ్రామాల్లో గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పోలీసులకు సూచించారు. పలువురు ముస్లిం నాయకులు అధికారుల దృష్టికి సమస్యలు తీసుకురాగా, పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ముస్లింలు అందరూ రంజాన్ పండుగను శాంతి యుతంగా, సుఖ శాంతులతో చేసుకోవాలని పేర్కొన్నారు.సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు రమేష్, రాజేశ్వర్, ఇంచార్జీ డిస్ట్రిక్ట్ మైనార్టీ అండ్ వెల్ఫేర్ ఆఫీసర్ రాధాబాయ్, వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి, డీసీఎస్ఓ జితేందర్ రెడ్డి, ఓఎస్డీ సురేమియా పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడుతున్న మెడికల్ షాపులపై చర్యలు తీసుకోవాలి

ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్

(వకుళాభరణం భానుప్రకాష్
ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్)

జిల్లా వ్యాప్తంగా నాసిరకం మందులను విక్రయిస్తు అక్రమాలకు పాల్పడుతున్న మెడికల్ షాపులు, క్లినిక్ లపై చర్యలు తీసుకోవాలని, అనధికారికంగా నిర్వహిస్తున్న మెడికల్ షాపులు క్లినిక్ లపై డ్రగ్ కంట్రోల్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి సోమవారం బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణ పెల్లి యుగంధర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపుల్లో నాసిరకం మందులను విక్రయిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్ లు నడుస్తున్నాయని ఆరోపించారు.మెడికల్ షాపుల్లో యాంటీ బయోటిక్స్ ఇంజక్షన్ లను విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని, జిల్లాలో అనేక క్లినిక్ లు అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ప్రకటనలు ఇవ్వడంతోపాటు, డయాబెటిస్, బ్లడ్ ప్రెషర్ ట్రీట్మెంట్ టెస్టులు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని మెడికల్ షాపుల యజమానులు, క్లినిక్, మెడికల్ ఏజెన్సీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఓపక్క మందుల దుకాణం, మరో పక్క క్లినిక్ లను అక్రమంగా నడిపిస్తూ,ఇక్కడికి వచ్చే రోగులను అర్హతలేని వైద్యులతో పరీక్షలు నిర్వహిస్తూ వారి ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. వైద్యుడి ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మందులు అందించాలనే ప్రభుత్వ నిబంధన ఉన్నా దవరూ పట్టించుకోవడం లేదన్నారు.మెడికల్ షాపు ఏర్పాటు చేయాలంటే ఫార్మసి సర్టిఫికేట్ ఆనసరం ఉంటుంది. ఆ సర్టిఫికేట్ ఆధారంగా అధికారులు లైసెన్స్ జారీ చేస్తారన్నారు. వైద్యం వ్యాపారంగా మారిన క్రమంలో కొంతమంది ఫార్మసీ చేసి ఉన్నత చదువులు చదివేవారికి సంబంధించి ఫార్మన్ సర్టిఫికేట్లను అద్దె రూపేణ తీసుకుని లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. సర్టిఫెకేట్లో ఉన్న పేరుతోనే లైసెన్స్ ముంజారవుతుంది. సదరు ఫార్మాసిస్టు షాపులో తప్పసరిగా ఆ లైసెన్సు దారుడు మందులు విక్రయించాల్సి ఉంటుంది కానీ నగరంలోని చాలాషాపుల్లో అవగాహన లేనివారితో మందులను విక్రయిస్తున్నారని ధ్వజమెత్తారు. అదే విధంగా జనరిక్ మందులను సైతం ఎక్కువ ధరకు విక్రయిస్తూ అక్రమాలకు పాల్పడున్నారని పేర్కొన్నారు. అడిగిన వారికి తప్ప రశీదులను కూడా ఎవరికీ ఇవ్వడం లేదని అన్నారు. వివిధ ప్రాంతాల్లోని ఫార్మసీలలో నాణ్యతా లోపంతో తయారు చేసిన వివిధ రకాల మందులను అమ్మే హోల్ సేలర్లు అతి తక్కువ ధరపై వీటిని రిటైలర్లకు సరఫరా చేస్తున్నారని, ఈ మందుల ధరలు వారికి అసలు ధరకంటే 70శాతం నుంచి 50శాతం వరకు తక్కువతో సరఫరా అవుతాయన్నారు. వీటిని బ్రాండెడ్ మందుల ధరతో రోగులకు అంటగడుతున్నారని ఆరోపించారు. ఈ మందులనే డాక్టర్లు రాసేలా వారికి నజరానాలు అందిస్తున్నారని విమర్శించారు.వాస్తవానికి మెడికల్ షాపులకు సరఫరా అయ్యే మందులలో కొన్ని ముఖ్యమైన ముందులు "షెడ్యూల్ హెచ్" హెచ్చరికలతో సరఫరా అవుతాయని, అలాంటి మందులను డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే విక్రయించాలన్నారు. ఈ మేరకు రిజిస్టర్ మెయింటెన్ చేస్తే కొనుగోలు చేసిన మందులు ప్రతిరోజూ రిజిస్టర్లో నమోదు చేయాల్సి ఉండాలని, కానీ ఎలాంటి ప్రత్యేక నమోదు రిజిస్టర్లు మెయింటెన్ చేయడం లేదన్నారు. కొన్ని మెడికల్ షాపుల్లో రాత్రి షాపు మూసే ముందు కొన్ని మందులకు సంబంధించి బిల్లులను కట్ చేస్తూ నిబంధనల నుంచి తప్పించుకుంటున్నారని ఆగ్రహం చేశారు . ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుతోన్న మెడికల్ మాఫియాపై డ్రగ్ కంట్రోల్ అడ్మిస్ట్రేషన్ అధికార యంత్రాంగం ఉక్కుపాదం మోపాలని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏ ఐ వై ఎఫ్ నాయకులు కోరారు. డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అనుమతులు లేకుండా యాంటీబయోటిక్ ఇంజక్షన్లు తయారు చేస్తున్న కంపెనీలపై జిల్లా వ్యాప్తంగా నాసిరకం మందులను విక్రయిస్తున్న మెడికల్ షాపులు, అనధికారికంగా నడుస్తున్న క్లినిక్ లపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మురళి,బూడిద కుమార్ పాల్గొన్నారు.

హనుమంతుడి గుడి ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదు: మంత్రి పొన్నం ప్రభాకర్

(వకుళాభరణం భాను
ప్రకాష్ ప్రజా తీర్పు బ్యూరో)

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో మరో గ్యారంటీ స్కీమ్ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం వల్ల పేదోడి సొంతింటి కళ నెరవేరతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భద్రాద్రి రాముడు సాక్షిగా ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించుకోడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటే జనం పార్టీ , పేదల పార్టీ, సకల జనుల పార్టీ, సకల జనుల సంక్షేమాన్ని ఆలోచించేది కాంగ్రెస్ పార్టీ అని పొన్నం అభివర్ణించారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా మహిళా సాధికారత దిశలో నడిపించడమే కాంగ్రెస్ పార్టీ అంతిమ లక్ష్యమన్నారు . ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, సొంతింటి కళ నెరవేర్చే ఇందిరమ్మ ఇల్లు అయినా పేద మహిళల కోసమే అని పేర్కొన్నారు.ధనిక రాష్ట్రమని డబ్బా కొట్టిన కేసీఆర్ ఏడు లక్షల కోట్ల అప్పు చేసి ఊరికి ఏడు ఇళ్లు అయిన ఇచ్చాడా అని పొన్నం ప్రశ్నించాడు. పదేండ్లు అధికరమిస్తే వందల ఎకరాల ఫార్మ్ హౌజ్ కట్టుకున్నాడు తప్ప పేదల ఇళ్లకు ఒక్క ఇటుకైన పేర్చాడా అని నిలదీశాడు. ఇల్లు కట్టుకునే పేదలకు ఓ సారి 5 లక్షలు అని మరోసారి 3 లక్షలు అని జనాలను

మభ్య పెట్టాడని ఆరోపించారు. తెలివైన తెలంగాణ సమాజం వారికి కర్రు కాల్చి వాత పెట్టి ఫార్మ్ హౌజ్ కి సాగ నంపిందని మంత్రి పొన్నం ఎద్దేవా చేశారు. పేదలకు ఇల్లు కట్టివ్వాలన్న దృడ సంకల్పం ఉన్నది ఒక్క కాంగ్రెస్ పార్టీకే అని అన్నారు. అందుకే ఇంటి స్థలం ఉన్న పేదలకు ఐదు లక్షలు,ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో హనుమంతుడి గుడి లేని ఊరు లేదు ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదని అన్నారు. కాంగ్రెస్ అంటే నమ్మకం కాంగ్రెస్ అంటే భరోసా కాంగ్రెస్ అంటే తెలంగాణ బతుకు గ్యారంటీ తెలంగాణ భవిష్యత్ కి గ్యారంటీ పార్టీ అని మంత్రి పొన్నం విషదీకరించారు. ఇందిరమ్మ ఇళ్లు పథకం చాలా పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులకు అందుతుందని హామీఇచ్చారు. మొదటి దశలో ఖాళీ స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు ఈ పథకం వర్తించనుందని అన్నారు. ప్రభుత్వం రూ 22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్లను మొదటి దశలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారులకు అందనుందని మంత్రి తెలిపారు . గత ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ లు ఇస్తామని ఇవ్వలేకపోయిందని, పేదొడికి సొంతింటి కళ ను దూరం చేసిందని ఆరోపించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా లక్షలాది ఇళ్ళ నిర్మాణం చేశామని ఇప్పుడు మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన లో ప్రజా ప్రభుత్వంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రభుత్వం వచ్చిన 90 రోజుల్లోపు ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.తన నియోజకవర్గం హుస్నాబాద్ లో నిజమైన లబ్ధిదారులు పేదలు సొంత జాగా ఉండి ఇల్లు లేని పేదలకు మొదటి దశలో 3500 ఇళ్లు మంజూరయ్యాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.. ఈ పథకాన్ని ప్రారంభించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క కు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు..

ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు

ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ శేఖర్ మార్చి 11

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, అదనపు కలెక్టర్లు ఖీమ్యా నాయక్, పూజారి గౌతమి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చే దరకాస్తులు ఆయా శాఖల అధికారులు పరిశీలించి, వేగంగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 23, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి 14, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 3, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయానికి 3, చందుర్తి, కోనరావుపేట, తంగళ్లపల్లి ఎంపీడీవో కార్యాలయాలు, టౌన్ ప్లానింగ్, ఉపాధి కల్పన, సర్వే, డీఆర్డీఓ కార్యాలయాలకు ఒకటి చొప్పున మొత్తం 50 దరఖాస్తులు వచ్చాయి.

హెల్ప్ డెస్క్ ఏర్పాటు వృద్దులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు సేవలు

కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ప్రధాన ద్వారం వద్ద హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశారు. వృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు సాయం చేసేందుకు జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించారు. ప్రజావాణికి వచ్చే వృద్దులు, దివ్యాంగులను వీల్ చైర్ లో కూర్చోబెట్టి దరఖాస్తుకు చేసుకునేందుకు తోడ్పాటు అందిస్తున్నారు. అలాగే నడవలేని వారికి నడవలేని వారికి మాన్యువల్ ట్రై సైకిల్స్, చెవిటి వారికి వినికిడి యంత్రాలు అందుబాటులో ఉన్నాయి.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు రమేష్, రాజేశ్వర్, జెడ్పీ సీఈఓ ఉమారాణి, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని విమర్శిస్తే సహించేది లేదు

కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్)

టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం నగరంలోని ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మూడు నెలల లోపే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వాన్ని సహించలేని కేటీఆర్ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని కోమటిరెడ్డి మండిపడ్డారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం పూర్తిగా వెనుకబడిపోయిందని ఆరోపించారు. అందుకే రాష్ట్ర ప్రజలు ప్రభుత్వాన్ని మార్చి కాంగ్రెస్ పార్టీకి అధికారమిస్తే జీర్ణించుకోలేని టీఆర్ఎస్ పార్టీ నాయకులు అనవసరంగా విమర్శిస్తున్నారని ఆరోపించారు. కరీంనగర్ జిల్లాలో జరిగిన భూకబ్జాల గురించి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రిగా పనిచేసిన కేటీఆర్ ఎందుకు స్పందించలేదో చెప్పాలని నిలదీశారు. అదేవిధంగా టిఆర్ఎస్ కార్పొరేటర్లతో సహ మరి కొంతమంది సానుభూతిపరులు జైల్లోకి వెళ్తున్నా దున్నపోతు మీద వాన పడ్డట్టుగా కేటీఆర్ ప్రవర్తన ఉందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ కనుమరుగడం ఖాయమని పేర్కొన్నారు.విలేకరుల సమావేశంలో కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పురమళ్ళ శ్రీనివాస్ , బీసీ సెల్ జిల్లా చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, రామిడి రాజిరెడ్డి,మామిడి అనిల్ కుమార్, నూనె గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శంకర్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

(ప్రజాతీర్పు ప్రతినిధి కోహెడ)

ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా అందుకున్న సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రానికి చెందిన వేల్పుల శంకర్ ను మండల కాంగ్రెస్ నేతలు సోమవారం ఘనంగా సన్మానించారు. ఓరియంటల్ తెలుగుశాఖలో వేల్పుల శంకర్ పీహెచ్ డీ పూర్తి చేసినందుకు కాంగ్రెస్ పార్టీ కోహెడ మండల కమిటీ సోమవారం తంగళ్ళపల్లి కృష్ణమ్మ గుట్ట వద్ద శాలువతో ఘనంగా సన్మానించారు. ఎంతో కష్టపడి చదివి డాక్టర్ సాధించినందుకు శంకర్ ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బండిపెల్లి నారాయణ గౌడ్, పాతూరి గాల్ రెడ్డి, తడిసినన రవీందర్ రెడ్డి,గోరిట్యాల లక్ష్మణ్, చింతలపెల్లి జనార్ధన్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చింతకింది శంకర్, మైనారిటీ మండల అధ్యక్షులు మొహమ్మద్ అంకుష్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు అబ్దుల్ రఫీ, గ్రామ శాఖ అధ్యక్షులు ముంజ తిరుపతిగౌడ్, తూటి రాజిరెడ్డి,తిమ్మాపూర్ సంపత్ రావు, రాచకొండ అశోక్ రావు,పెరుక రాంచంద్రం,బూరుగుల రమేష్, ఇట్టావేణి తిరుపతి,కరివేద చంద్రారెడ్డి,ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు గూడ స్వామి,ప్రధాన కార్యదర్శి మంద దయాకర్,సుదగోని మధు,చెన్నారెడ్డి,రాచకొండ తిరుమల రావు,పులి రాజు, యాటెలి రాజు,అర్చనపెల్లి జయ కృష్ణ, ముంజ శ్రీనివాస్, గోపాల్ రావు, సిద్దుల మహేష్,జెరిపోతుల సారయ్య, గోవిందు రమేష్, జెరిపోతుల శ్రీనివాస్, తాటిపాముల సత్యనారాయణ, కందుకూరి శంకర్, కందుకూరు తిరుపతి, చిల్పూరి శ్రీనివాస్ రెడ్డి, శివరాత్రి రాజు, అశోక్,తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి ద్వారా స్వీకరించిన అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలి:కలెక్టర్ జితేష్ వి పాటిల్

ప్రజాతీర్పు ప్రతినిధి కామారెడ్డి (మురళి)

ప్రజావాణి ద్వారా స్వీకరించిన అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి 48 అర్జీలను స్వీకరించారు. ప్రధానంగా ఇందులో భూ సమస్యలకు సంబంధించి 24 వినతులు రాగా, రెండు పడకల ఇల్లు కావాలని 6, ఉపాధి కల్పనకై 5 వినతులు వచ్చాయి. అదేవిధంగా పంచాయతీ రాజ్, మునిసిపల్, ఆర్ అండ్ బి, విద్యుత్,పొలిసు శాఖకు సంబందించిన వచ్చిన వినతులను ఆయా శాఖాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, తద్వారా దరఖాస్తుదారులకు సత్వర మేలు చేకూరే అవకాశముందని అన్నారు. . ముఖ్యంగా నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాల్సిన ఆర్జీలకు ప్రాధాన్యతని ఇచ్చి వాటి పరిష్కారంపై ప్రత్యేక

శ్రద్ధ వహించాలన్నారు. జిల్లా స్థాయితో పాటు క్రింది స్థాయి అధికారులు సైతం ఫిర్యాదుల పరిష్కారంలో చొరవ చూపాలన్నారు. . కొన్ని ఫిర్యాదులను స్వయంగా పరిశీలిస్తూ సంబందిత అధికారులను తన దగ్గరకు పిలిపించుకొని వాటి పరిష్కారానికి మార్గాలు సూచిస్తూ చర్యలు తీసుకోవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ పిడి చందర్ నాయక్, జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి బావయ్య, కలెక్టరేట్ ఏ.ఓ. మసూర్ అహ్మద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ లాంచ్ చేసినందుకు రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

**ప్రజా తీర్పు న్యూస్ మార్చ్ 11 కసిపెట
మంచిర్యాల జిల్లా ఇంఛార్జి దండే భూమన్న**

కాసిపేట గ్రామం లో డ్వాక్రా గ్రూప్ కు చెందిన మహిళలు మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ వారితో వారి స్వగృహం లో టీవీ లో రేవంత్ రెడ్డి వారి ప్రెస్ మీట్ విక్షించి రేవంత్ రెడ్డి వారి హస్తల మీద ప్రజల సొంతింటి కల సాకారం అవుతున్న గూడు లేని నిరుపేదల సొంతింటి కల అందరికి సొంత గూడు ఉండేలా ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ లంచ్ చేసిన సందర్బంగా మహిళలు సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నెరవేరబోతుంది అని ఆనందం వ్యక్తం చేసి రత్నం ప్రదీప్ వారి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆనందం వ్యక్తం చేసారు. అనంతరం రత్నం ప్రదీప్ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారంటీ ల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ ను లంచ్ చేయడం జరిగింది. అన్ని సంక్షేమ పథకాలకు, అభివృద్ధి కార్యక్రమలకు ముఖ్యమంత్రి శ్రీకారం చూడతారని మా నాయకులు గడ్డం వినోద్ కూడా కాసిపేట మండలాన్ని అభివృద్ధి పథం లో ముందుకు నడిపిస్తారని చెప్పడం జరిగింది.

రైతులు ఖాతాలను ఆధార్ కార్డుతో అనుసంధానించాలి

జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్

ప్రజా తీర్పు న్యూస్ మార్చ్ 11 మంచిర్యాల జిల్లా ఇంఛార్జి దండే భూమన్న

జిల్లాలోని సి.సి.ఐ.కు పత్తి విక్రయించిన రైతులు తమ బ్యాంక్, ఇండియా పోస్ట్బ్యాంక్ ఖాతాలకు ఆధార్కార్డును అనుసంధానం చేసుకోవాలని జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ బ్యాంకు ఖాతా ఆధార్ అనుసంధానం చేసుకోని పక్షంలో పత్తి అమ్మిన డబ్బులు జమ కావని, ఇప్పటికే పత్తి అమ్మిన డబ్బులు జమ కాని రైతులు తక్షణమే ఇండియా పోస్ట్బ్యాంక్ అయితే తమ పాన్ కార్డు, ఆధార్ కార్డు తీసుకుని సమీపంలోని పోస్టాఫీస్ నందు సంప్రదించి తమ ఖాతాను సేవింగ్ ఖాతాగా మార్చుకొని క్రెడిట్ లిమిట్ పెంచుకొని, సేవింగ్ ఖాతా అనుసంధానం అయినట్టు, క్రెడిట్ లిమిట్ పెరిగినట్లుగా నిర్ధారించుకొని పోస్ట్మాస్టర్తో ధృవీకరించి, నకలు ప్రతిని సంబంధిత వ్యవసాయ మార్కెట్ కమిటీలో అందజేయాలని తెలిపారు. బ్యాంకు ఖాతా యాక్టివ్గా లేనట్లయితే యాక్టివ్ చేసుకొనుటకు / తమ పేరిట గల ఇతర బ్యాంకు ఖాతాను ఆధార్ అనుసంధానం చేసుకొనుటకు సంబంధిత బ్యాంకుకు వెళ్లి ఈ-కె.వై.సి. చేసినట్లయితే అట్టి ఖాతాలో పత్తి కొనుగోలు చెల్లింపులు జమ చేయడం జరుగుతుందని, అనుసంధానం అయినట్లు నిర్ధారణ ప్రతిని వ్యవసాయ మార్కెట్ కమిటీలో అందజేయాలని తెలిపారు. రైతులు తమ ఖాతా ఆధార్ తో అనుసంధాన వివరాలు తెలుసుకునేందుకు https:// dbtbharat.gov.in, https://myaadhaar.uidai.gov.in), a6 2) చెన్నూర్ మార్కెట్ కమిటీ- 7330733454, బెల్లంపల్లి మార్కెట్ కమిటీ - 7330733462, లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ 7330700446 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

ప్రజల్లో ఎన్నికల పట్ల అత్మవిశ్వాసం కలిగించాలి: డి.ఎస్.పి

జిల్లా పోలీస్, కేంద్ర సాయుధ బలగాలచే సిరిసిల్ల పట్టణంలో ఫ్లాగ్ మార్చ్:సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ శేఖర్ మార్చి 11

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు వినియోగించుకునెలా వారిలో నమ్మకం, బరోసా, భద్రత కలిగేలా జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ కవాతుసిరిసిల్ల పట్టణంలో సోమవారం రోజున నిర్వహించడం జరిగిందని సిరిసిల్ల డిఎస్పీ తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ నుండి గాంధీ, అంబేద్కర్ చౌక్, పాత బస్టాండ్, కొత్తచెరువు, పెద్దబజార్, వెంజటేశ్వర టెంపుల్ ,గాంధీ మీదుగా పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండ,ప్రజల్లో ఎన్నికల పట్ల భద్రత, బరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.సిరిసిల్ల పట్టణంలో సమస్యత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, పార్లమెంట్ ఎన్నికల లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును

11/03/2024 18:1

సద్వినియోగం చేసుకు నేందుకు జిల్లా పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర సాయు ధ బలగాలు కలిసి విధులు నిర్వర్తిస్తాయని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో టౌన్ సి.ఐ రఘుపతి, సాయుధ బలగాల సిబ్బంది, జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

కన్నుల విందుగా సాగిన రథోత్సవం

శివనామ స్మరణతో మర్మోగిన గ్రామం

రాయికల్ ప్రతినిధి (ప్రజా తీర్పు)

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల కళ్యాణం ఆదివారం అర్ధరాత్రి కన్నుల పండువగా జరిగింది. సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా పురోహితులు అంగడి భువనేశ్వర్, గురలింగమఠం వినయ్ మంత్రో చ్ఛరణల మధ్య నిర్వహించిన స్వామివారి కల్యాణాన్ని వందలాది మంది భక్తులు తిలకించి తన్మయత్వం పొందారు. జాగారాలతో నిత్యం శివనామ స్మరణ చేస్తూ కళ్యాణ తంతును కనులారా వీక్షించారు. శివనామ స్మరణతో వేడుకలను తిలకించిన భక్తజనం

శివ" అంటే "శివుడు – "రాత్రి" అంటే "పార్వతీదేవి

వీరిద్దరికీ వివాహమైన రాత్రే "శివరాత్రి". వీరికి పూర్వం వివాహమైన దంపతులు.. పురాణాలలో కనిపించరు. అందుకే పార్వతీపరమేశ్వరులను "ఆదిదంపతులు" అన్నారు. వీరి కళ్యాణం, జగత్కల్యాణానికినాంది అయినది కనుకనే "శివరాత్రి" విశ్వానికంతటికీ పర్వదినం అయింది. అంతేకాదు, తమలో ఎవరు గొప్ప అనే విషయంలో బ్రహ్మ, విష్ణువులకు మధ్య వాగ్వివాదం జరిగినప్పుడు, పరమేశ్వరుడు తేజోలింగముగా ఉద్భవించి, వారికి జ్ఞానోపదేశం చేసినది ఈ "శివరాత్రి" నాడే. అందుకే మాఘబహుళ చతుర్దశి తిథినాడు అర్ధరాత్రి సమయాన్ని "లింగోద్భవ" కాలంగా భావించి శివరాధనలు, శివార్చనలు చేయడం ఆచారమైంది.

అంగరంగ వైభవంగా రాజరాజేశ్వర రథోత్సవం

రథం ముందు ఉత్సవ విగ్రహాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం బ్రాహ్మహోత్తముల వేదమంత్రాల ఉచ్చరణ సాక్షిగా ధమరుకనాథలతో డప్పు చప్పులతో వాయిద్యాలు నడుమ భక్తులు నిమయ నిష్ఠలతో రథాన్ని తాళ్లతో లాగగా ఆలయం చుట్టూ రథోత్సవ వేడుక కనుల పండగ జరిగింది వందలాది భక్తులు స్వామివారి రథం చుట్టూ చేరి శివనామస్మరణంతో ఓం నమశ్శివాయ అనే నాదాలతో ఆలయ ప్రాంగణం ఓం నమశివాయ అంటూ భక్తులు ఆలయం చుట్టూ తిరిగి గుడి ముందు రథాన్ని ఉంచి రథంలో శివపార్వతుల విగ్రహాలను పెట్టి రథాన్ని భక్తులందరూ ఓం నమశివాయ అంటూ రథమును భక్తులు లాగుతూ గ్రామం చుట్టూ రథాన్ని తింపారు. రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మరియు ఉదయం నుండి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

యూత్ కమిటీకి ఆట వస్తువులు అందజేసిన బిజెపి నేతలు

(ప్రజాతీర్పు ప్రతినిధి కోహెడ)

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం నారాయణపూర్ గ్రామంలోని మూడు యూత్ కమిటీ లకు మండల బిజెపి నాయకులు క్రికెట్, వాలీబాల్ కిట్ లను అందజేశారు. బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి స్థానిక ఎంపీ బండి సంజయ్ రెండవ విడత ప్రజాహిత యాత్ర సందర్భంగా గ్రామానికి విచ్చేసిన సమయంలో యూత్ కమిటీ సభ్యులు బోయిని శివ, బోయిని అంజి, కనుగారి శశిధర్ రెడ్డి, పున్నం శేఖర్ సంజయ్ ను ఆటవస్తువుల గురించి అభ్యర్థించారు. ఈ సందర్భంగా సంజయ్ వారికి ఇచ్చిన హామీ మేరకు క్రికెట్ కిట్, రెండు వాలీబాల్ కిట్స్ లను మూడు యూత్ కమిటీల సభ్యులకు బిజెపి కోహెడ మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం ద్వారా సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పరిది శక్తికేంద్రం ఇంచార్జి మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, నారాయణపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు అందవేని రాములు, మండల కార్యదర్శి గూడూరు కుమారస్వామి, పార్టీ నాయకులు గుర్రం వెంకటరెడ్డి, మౌటం రాజు, హరి సాయి, పున్నం శేఖర్,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దు: వెల్గటూర్ ఏ ఎస్ ఐ శ్రీనివాస్

ఎండపల్లి మార్చి 11 (ప్రజా తీర్పు ప్రతినిధి)

జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఎండపల్లి మండలంలోని సూరారం గ్రామంలో సోమ వారం ఉమ్మడి వెల్గటూర్ మండల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృం దం చే మూఢ నమ్మకా లు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాల నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామని, దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే సమాచారం అందుతుందని, సిసి కెమెరాలు ఏర్పాటుకు గ్రామస్తులంతా సహకరించాలని కోరా రు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడ కూడదని, ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయ హకారులు యువతకు ఉంటాయని పేర్కొన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేట పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. ఉమ్మడి వెల్గటూర్ మండలంలో అన్ని గ్రామాలను నేరరహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే పోలీసుల లక్ష్యంగా పెట్టుకున్నామని, దీనికి ప్రజలంతా సహకరించాలని సూచించారు. మంత్రాలు, తంత్రాలు, ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పరిష్కారం కోసం పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.

డబుల్ బెడ్రూం బొమ్మకే పరిమితం: మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం మార్చు 11 (ప్రజా తీర్పు)

భద్రాచలం/మణుగూరు : గత పదేళ్లలో ఎన్ని ఇళ్లు ఇచ్చారని, డబుల్ బెడ్రూం బొమ్మకే పరిమితమైందని మాజీ సీఎం కేసీఆర్ ను ఉద్దేశించి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యనించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంతో తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుతుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన సందర్భంగా భద్రాచలం, మణుగూరు ప్రాంతాల్లో జరిగిన సభల్లో పొంగులేటి మాట్లాడారు. రాష్ట్రాన్ని రూ. 7లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టిన గత ప్రభుత్వం భద్రాద్రి రాముడికి రూ. 100కోట్లు కూడా ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదో గ్యారంటీగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మంజూరు చేస్తామని తెలిపారు. దళిత, గిరిజనులకు రూ. 6లక్షల చొప్పున, మిగిలిన వారికి రూ. 5 లక్షల చొప్పున ఇంటి నిర్మాణానికి ఇస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2.90 లక్షల డబుల్ బెడ్రూం ఇళ్ల టెండర్లు పిలిచి 1.49 లక్షలు మాత్రమే నిర్మించి.. కేవలం 90వేలు మాత్రమే లబ్ధిదారులకు పంపిణీ చేసిందన్నారు. గత ప్రభుత్వంలాగా పింక్ కండువాలకే కాకుండా... గ్రామసభలు నిర్వహించి అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వర్తింపజేస్తామని అన్నారు. ఈ సభల్లో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రోహిత్ చౌదరి, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, మట్టా రాగమయి, రాంచందర్ నాయక్, తెల్లం వెంకట్రావ్, కూనంనేని సాంబశివరావు, రాందాస్ నాయక్, డీసీసీ అధ్యక్షులు పోదెం వీరయ్య, పువాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, బొర్రా రాజశేఖర్ , మువ్వా విజయ బాబు, తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయమే ఎజెండాగా పని చేయాలి

ఎంపీ ఎన్నికలలో కీలకపాత్ర పోషిస్తాం తెలంగాణ ఉద్యమకారులు

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్)

సామాజిక న్యాయమే ప్రధాన ఎజెండాగా ప్రభుత్వం పరిపాలన కొనసాగించాలని పలువురు ఉద్యమకారులు కోరారు. సామాజిక న్యాయ వేదిక సమన్వయకర్తలు కల్లేపల్లి రాజేందర్, గోపాల భూషణ్ రావుల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పాత్రికేయుల భవనంలో పలువురు ఉద్యమకారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా అవసరాలను తీరుస్తూ జనరంజక పాలన కొనసాగిస్తే హర్షం వ్యక్తం చేస్తామన్నారు. సమర్థవంతంగా పరిపాలన కొనసాగేందుకు తగు సలహాలు సూచనలు సైతం చేస్తామన్నారు. ప్రభుత్వ అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమదైన శైలిలో కీలకపాత్ర పోషిస్తామన్నారు. మహనీయుల ఆశయాల సాధనలో నిరంతరం కృషి చేస్తామన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం జరిగేందుకు ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువ న్యాయవాది జక్కనపల్లి గణేష్, వాసాల శ్రీనివాస్, ఉండాటి సతీష్, గాలిపల్లి కొండపోచయ్య, బొడ్డు నాగరాజు, సయ్యద్ షఫీ హుస్సేన్, సయ్యద్ ఖాజా మొయినుద్దీన్, కందికొండ మొగిలి, కల్లేపల్లి అజయ్, మూడపల్లి శ్రీనివాస్, జక్కనపల్లి అంజయ్య, సిరిసిల్ల రాజేశం, కల్లేపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాయికల్
పోలీస్ స్టేషన్

హత్య కేసుని చేదించిన పోలీసులు

రాయికల్ ప్రతినిధి,చెట్ పెల్లి మారుతి (ప్రజా తీర్పు)

07-03-2024 గురువారం రోజు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తాట్లవాయి లో జరిగిన నాగెల్లి సురేష్ హత్య కేసు మిస్టరి వీడింది.మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గతంలో నాగేల్లి భూమేష్ అనే వ్యక్తి సురేష్ ని చంపుతానని బెదిరించాడని తెలుపగా,హత్య జరిగిన రోజు నుండి భూమేష్ ఊరిలో లేకపోవడంతో పోలీసులు అనుమానంతో రెండు బృందలుగా గాలించారు.తేదీ 11-03-2024 సోమవారం ఉదయం 6 గంటలకు నిందితుడు ఇంటివద్ద ఉన్నాడని సమాచారాన్ని తెలుసుకొని పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల ప్రాథమిక విచారణలో నిందితుడు నేరాన్ని తానే చేసినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు.తన భార్యతో సన్నిహితం గా ఉంటున్నాడని,పలు మార్లు తన ప్రవర్తనను మార్చుకోమని చెప్పినా మారకపోవడంతో అనుమానంతో పగ పెంచుకొని ఈ హత్య చేసినట్లు నిందితుడు తెలిపాడని,హత్య చేయడానికి వాడిన కత్తిని,సెల్ ఫోన్ ని స్వాదీనం చేసుకున్నామని,ముద్దాయిని రిమైండుకు తరలిస్తున్నట్లు ప్రెస్ మీట్ లో తెలిపారు పోలీసులు.ఈ కార్యక్రమంలో జగిత్యాల డిఎస్ పి రఘు చందర్,జగిత్యాల రూరల్ సి ఐ అరిఫ్ అలీ ఖాన్, రాయికల్ ఎస్ ఐ అజయ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనల మేరకు వరిధాన్యం కొనుగోలు

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్

ప్రజా తీర్పు న్యూస్ మార్చ్ 11 మంచిర్యాల జిల్లా ఇంఛార్జి దండే భూమన్న

ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా రవాణా అధికారి సంతోష్కుమార్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపాల్తో కలిసి పౌర సరఫరాలు, బ్యాంకింగ్, రవాణా, కార్మిక, తూనికలు-కొలతలు శాఖల అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో ధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో రైతులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వరిధాన్యం తీసుకువచ్చే సమయంలో పాడయిన, రంగుమారిన, తేమశాతం, మట్టిగడ్డలు ఇతరత్రా నిబంధనలను పరిశీలించుకోవాలని తెలిపారు. గ్రేడ్-ఎ, సాధారణ రకాలకు సంబంధించి రా / పారాబాయిల్డ్ / సింగిల్ పారాబాయిల్డ్ ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, కొనుగోలు అవసరమైన గన్నీ సంచులను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు అనంతరం జిల్లాలోని రైస్ మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా లక్ష్యాలను కేటాయించడం జరుగుతుందని, లారీల ద్వారా తరలించిన ధాన్యాన్ని త్వరితగతిన దిగుమతి చేసుకొని వాహనాలను తిరిగి పంపించే విధంగా అధికారులు, రైస్ మిల్లుల యాజమాన్యాల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. వానాకాలం (ఖరీఫ్) 2023-24కు సంబంధించి గ్రేడ్-ఎ రకం క్వింటాల్కు 2 వేల 203 రూపాయలు, సాధారణ రకం క్వింటాల్కు 2 వేల 183లుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, రైతులు వరి కోత తరువాత వారం రోజుల పాటు తమ కళ్లాలలో ఆరబెట్టుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతులు దళారీ వ్యవస్థను ప్రోత్సహించకుండా ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందే విధంగా అవగాహన కల్పించాలని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిబంధనల మేరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల కొరకు త్రాగునీరు, నీడ మౌళి సదుపాయాలు కల్పించాలని తెలిపారు.

మూడోసారైనా రోహిత్ సేన ఛాంపియన్‌గా మారేనా?

భారత్, ఆస్ట్రేలియా మధ్యే డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్

క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా మూడు వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. ఈ విజయంతో ఆస్ట్రేలియా 2 టెస్టుల సిరీస్‌లో ఆతిథ్య జట్టును పూర్తిగా తుడిచిపెట్టేసింది. ఆస్ట్రేలియా విజయం తర్వాత, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 సైకిల్‌లో కీలక మార్పు వచ్చింది. న్యూజిలాండ్‌ను క్లీన్ స్వీప్ చేయడంతో ఆస్ట్రేలియా లాభపడింది. ఇప్పుడు కంగారూ జట్టు రెండో స్థానానికి వచ్చింది. అదే సమయంలో భారత్ అగ్రస్థానంలో ఉంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ ఇప్పుడు మూడో స్థానంలో ఉంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ప్రస్తుత పరిస్థితిని చూస్తుంటే, తదుపరి ఫైనల్ మ్యాచ్ టాప్ రెండు జట్ల మధ్య అంటే భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్నట్లు తెలుస్తోంది. చివరి ఫైనల్ కూడా భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరిగిందని, అందులో టీమ్ ఇండియా ఓటమిని ఎదుర్కోవలసి వచ్చిన సంగతి తెలిసిందే. అదే సమయంలో 2021లో జరిగిన డబ్ల్యూటీసీ తొలి ఫైనల్‌లో న్యూజిలాండ్ చేతిలో భారత్ ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ప్రస్తుత సైకిల్ ఫైనల్ జూన్ 2025లో లార్డ్స్‌లో జరగనుంది. ఆస్ట్రేలియా ఇప్పుడు రెండో స్థానానికి చేరుకుంది. ఆ జట్టుకు 62.50 శాతం పాయింట్లు ఉన్నాయి. ఆస్ట్రేలియా ఇప్పటి వరకు 12 టెస్టులు ఆడింది. ఇందులో 8 విజయాలు, మూడు ఓటములు ఉన్నాయి. 1 మ్యాచ్ డ్రా అయింది. వివిధ కారణాలతో ఆస్ట్రేలియా 10 పాయింట్లను తగ్గించింది. దీని ఆధారంగా ప్రస్తుతం 62.50 శాతం పాయింట్లతో నిలిచింది. 9 టెస్టుల్లో భారత్ 6 గెలిచి, 2 ఓడిపోయి, ఒక మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. భారత్‌కు కూడా రెండు పాయింట్లు తగ్గాయి. ప్రస్తుతం భారత్‌కు 74 పాయింట్లు ఉన్నాయి. కాగా, పాయింట్ల శాతం 68.51లుగా నిలిచింది. మూడో ర్యాంక్‌లో ఉన్న న్యూజిలాండ్ ఇప్పటి వరకు 6 టెస్టులు ఆడింది. మూడు గెలిచి, 3 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. దీంతో కివీస్ జట్టుకు 50 శాతం పాయింట్లు ఉన్నాయి. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో, ఒక జట్టు టెస్టులో గెలిస్తే 12 పాయింట్లు, టై అయితే 6 పాయింట్లు, డ్రా అయితే 4 పాయింట్లు పొందుతారు. ప్రతి జట్టు %ఔజ% సైకిల్‌లో వేర్వేరు సంఖ్యలో టెస్ట్ మ్యాచ్‌లు ఆడుతుంది. ఇటువంటి పరిస్థితిలో, పాయింట్ల ఆధారంగా ర్యాంకింగ్ నిర్ణయించబడుతుంది. స్లో ఓవర్ రేట్ కారణంగా పాయింట్లో కోత పడనుంది. ఈ కారణంగా మూడు టెస్టులు గెలిచినా ఇంగ్లండ్ 21 పాయింట్లు మాత్రమే కలిగి ఉంది. ఆ జట్టుకు మొత్తం 19 పాయింట్లు కోత పడ్డాయి. రాబోయే కొద్ది నెలలపాటు భారత్ అగ్రస్థానంలో కొనసాగవచ్చు. బంగ్లాదేశ్-శ్రీలంక సిరీస్ తర్వాత కొన్ని రోజుల పాటు టెస్టు సిరీస్ జరగనుంది. ఈ సైకిల్‌లో భారత్ ఇంకా మూడు టెస్టుల సిరీస్‌లు ఆడాల్సి ఉంది. వీటిలో రెండు స్వదేశంలో, ఒకటి ఆస్ట్రేలియాలో ఆడాల్సి ఉంది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్ తర్వాత, అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో భారత్ 3 మ్యాచ్‌ల సిరీస్ ఆడాల్సి ఉంది. ఆ తర్వాత ఆస్ట్రేలియా టూర్‌లో 5 టెస్టులు ఆడాల్సి ఉంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా జట్టు రెండో స్థానంలో ఉంది. కాగా, ప్రస్తుత డబ్ల్యూటీసీ సైకిల్‌లో మరో టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ ఏడాది చివర్లో భారత్‌తో 5 టెస్టుల సిరీస్‌కు ఆస్ట్రేలియా ఆతిథ్యం ఇవ్వనుంది. గతసారి ఈ టెస్టు సిరీస్ ద్వారా ఫైనల్‌కు చేరిన రెండు జట్లను ఖరారు చేయగా, ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే ఈసారి కూడా ఫైనల్‌ను ఈ సిరీస్‌లోనే ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది.

ఒక్క పరుగు తేడాతో ఓటమి

గ్రౌండ్‌లోనే కన్నీళ్లు పెట్టుకున్న ఆర్సీబీ ప్లేయర్లు

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ లో భాగంగా ఆదివారం (మార్చి 10) జరిగిన పదిహేడవ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మహిళలకు మరోసారి చుక్కెదురైంది. ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో ఆద్యంతం ఎంతో ఉత్కంఠగా, హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్ లో ఆర్సీబీ కేవలం ఒక్క పరుగు తేడాతో ఓటమిపాలైంది. గెలవాల్సిన మ్యాచ్ లో అనుకోకుండా ఓడిపోవడంతో ఆర్సీబీ ప్లేయర్లు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఓటమి బాధతో గ్రౌండ్‌లోనే కన్నీళ్లు పెట్టుకున్నారు. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ విజయానికి 182 పరుగులు చేయాల్సి ఉంది. చివరి బంతికి 2 పరుగులు కావాలి. కానీ బ్యాటర్ రిచా ఘోష్ విన్నింగ్ షాట్ ఆడడంతో విఫలమైంది. ఈ ఓటమితో, 2024లో ప్లేఆఫ్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారాయి.. లక్ష్యాన్ని ఛేదించడంలో విఫలమైన తర్వాత, కెమెరామెన్ డగౌట్‌ను చూపించాడు. అక్కడ జట్టు కెప్టెన్ స్మృతి తీవ్ర నిరాశలో కనిపించింది. ఉబికి వస్తోన్న కన్నీళ్లను ఆపుకుంటూనే ప్రత్యర్థులకు కరచాలనం అందించింది. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గత మ్యాచ్‌లో యుపి వారియర్స్‌పై 139 పరుగుల లక్ష్యాన్ని సాధించడంలో విఫలమైన ఢిల్లీ బెంగళూరుపై ధాటిగా ఆడింది. ఓపెనింగ్ జోడీ షెఫాలీ వర్మ, మెగ్ లానింగ్ పవర్‌ప్లేలోనే 50 పరుగులు చేసి శుభారంభం అందించారు.ఆ తర్వాత జెమీమా రోడ్రిగ్స్, అలిస్ క్యాప్సీ మెరుపు ఇన్నింగ్స్ ఆడారు. ముఖ్యంగా భారత బ్యాటర్ రోడ్రిగ్జ్ కేవలం 26 బంతుల్లోనే అర్ధ సెంచరీ నమోదు చేసింది. ఆ తర్వాత అలిస్ కీప్సీ కూడా వేగంఆ పరుగులు రాబట్టింది. వీరిద్దరి మధ్య 97 పరుగుల భాగస్వామ్యం నమోదైంది. లక్ష్య ఛేదనలో బెంగళూరు విజయానికి ఆఖరి ఓవర్ లో 17 పరుగులు కావాలి. రిచా తొలి, ఐదో బంతుల్లో సిక్సర్లు బాది విజయంపై ఆశలు పెంచింది. ఇక చివరి బంతికి 2 పరుగులు చేయాల్సి ఉండగా రిచా జెస్ జోనాసన్ వేసిన బంతిని నేరుగా ఫీల్డర్ చేతికి కొట్టింది. షెఫాలీ వర్మ విసిరిన త్రోకు జోనాసన్ వెంటనే స్పందించడం, రిచాను రనౌట్ చేయడంతో బెంగళూరు 1 పరుగు తేడాతో పరాజయం పాలైంది.

విరాట్ కోహ్లీ ఆర్సీబీతో 16 సంవత్సరాలు పూర్తి

విరాట్ కోహ్లీఆర్సీబీతో 16 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాడు. 2008 రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులో చేరిన విరాట్ కోహ్లీ.. అప్పటి నుంచి వారితోనే కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకు లీగ్ లోని ప్రతి సీజన్ లో ఒక ఫ్రాంచైజీకి ప్రాతినిధ్యం వహించిన ఏకైక ఆటగాడిగా కోహ్లీ నిలిచాడు. విరాట్ కోహ్లీ మొదటగా రూ.12 లక్షలకు ఆర్సీబీలో చేరాడు. ఐపీఎల్ 2008 డ్రాఫ్ట్ లో విరాట్ కోహ్లీ రూ.12 లక్షలకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులో చేరాడు. విరాట్ కోహ్లీ 2008 నుండి 2010 వరకు ప్రతి సంవత్సరం రూ.12 లక్షలు సంపాదించాడు. అతను 2008లో క్యాప్డ్ ప్లేయర్ గా మారాడు. దీంతో అతని స్థాయి ఒక్కసారిగా పెరిగిపోయింది. అయితే ఐపీఎల్ ప్రారంభంలో కోహ్లీ చాలా కష్టపడ్డాడు. ఐపీఎల్ 2010 తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వారి జట్టులో కొన్ని మార్పులు చేసింది. కేవలం కోహ్లీని మాత్రమే ఉంచుకుంది. అంతేకాకుండా.. కోహ్లీకి భారీ పారితోషికాన్ని కూడా అందించింది. అతని జీతం అప్పుడు రూ.8.28 కోట్లకు పెరిగింది.విరాట్ కోహ్లీ 2011 నుండి 2013 వరకు ప్రతి సంవత్సరం రూ.8.28 కోట్లు సంపాదించాడు. 2014లో మెగావేలం జరిగింది. ఐపీఎల్ ఏడవ ఎడిషన్ కు ముందు కోహ్లీ మరో వేతన పెంపును అందుకున్నాడు. ఐపీఎల్ 2014 మెగా వేలానికి ముందు ఆర్సీబీ రిటైన్ చేసిన ముగ్గురు ఆటగాళ్లలో విరాట్ కోహ్లీ కూడా ఉన్నాడు. తర్వాత నాలుగు సీజన్లలో రూ.12.5 కోట్ల వేతనం పొందాడు. ఆర్సీబీ ఏబీ డివిలియర్స్, క్రిస్ గేల్ లను కూడా రిటైన్ చేసుకుంది. ఐపీఎల్ లో అత్యధిక పారితోషికం తీసుకునే ఆటగాడిగా విరాట్ కోహ్లీ నిలిచాడు. ఆర్సీబీ అతనిని రూ. 17 కోట్లకు రిటైన్ చేయడంతో చరిత్రలో అత్యధిక పారితోషికం పొందిన ఆటగాడిగా నిలిచాడు. అత్యధిక రిటెన్షన్ ధర కంటే 2 కోట్లు ఎక్కువ. విరాట్ కోహ్లీ తర్వాత నాలుగు సంవత్సరాల పాటు చార్టులను పాలించాడు. ఐపీఎల్ 2018 నుండి 2021 వరకు ప్రతి సంవత్సరం రూ.17 కోట్లు సంపాదించాడు. ఐపీఎల్ 2021 తర్వాత అతను ఆర్సీబీ కెప్టెన్ గా కూడా బాధ్యతలు నిర్వర్తించాడు. కోహ్లీ 2013 నుంచి 2021 వరకు పూర్తిగా కెప్టెన్ గా ఉన్నాడు. ఐపీఎల్ 2022 మెగా వేలానికి ముందు విరాట్ కోహ్లీని ఆర్సీబీ తన వద్ద ఉంచుకున్న తర్వాత.. అతని జీతం రూ. 17 కోట్ల నుంచి రూ. 15 కోట్లకు పడిపోయింది. అయినప్పటికీ ఆర్సీబీలో అత్యధికంగా చెల్లిస్తుంది కోహ్లీకే.

ఎంఎస్ ధోనీని తలపించిన బంగ్లా కీపర్

టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అత్యుత్తమ ఫినిషర్, విజయవంతమైన కెప్టెన్ మాత్రమే కాదు.. బెస్ట్ వికెట్ కీపర్ కూడా. రెప్పపాటులో స్టంపౌట్ చేయడం మహీ ప్రత్యేకత. ఒక్కోసారి ఫీల్డర్లు విసిరే బంతులను అందుకుని.. వికెట్లను చూడకుండానే బెయిల్స్ పడేసి రనౌట్ చేస్తుంటాడు. నో-లుక్ రనౌట్ చేయడం మహీ వల్లనే సాధ్యం. ఇలా ఎందరో ట్రై చేసి.. విఫలమైన సందర్భాలు ఉన్నాయి. అయితే తాజాగా బంగ్లాదేశ్ వికెట్ కీపర్ లిటన్ దాస్.. ఎంఎస్ ధోనీని తలపించాడు. తాజాగా శ్రీలంక, బంగ్లాదేశ్ జట్ల మధ్య సిల్హెట్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మూడో టీ20 మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచులో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక 20 ఓవర్లలో 7 వికెట్లకు 174 రన్స్ చేసింది. ఇన్నింగ్స్ చివరి బంతిని ముస్తాఫిజుర్ రెహమాన్ వేయగా.. షనక లాంగాన్ మీదుగా షాట్ ఆడాడు. సింగిల్ తీసిన షనక.. డబుల్స్‌కు ప్రయత్నించాడు. బంగ్లా ఫీల్డర్ రిషద్ హొస్సేన్ బంతిని అందుకొని కీపర్ లిటన్ దాస్‌కు విసిరాడు. బంతిని అందుకున్న దాస్.. వికెట్లను చూడకుండానే వెనక నుంచి బెయిల్స్‌ను పడగొట్టాడు. దాంతో షనక రానౌట్ అయ్యాడు.లిటన్ దాస్ అద్భుత కీపింగ్ స్కిల్స్ చూసి మైదానంలోని ఆటగాళ్లు మాత్రమే కాదు.. ప్రేక్షకులు కూడా షాక్ అయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోకి లైకుల, కామెంట్ల వర్షం కురుస్తోంది. 'లిటన్ దాస్ సూపర్', 'లిటన్ దాస్ గ్రేట్ వర్క్', 'ఎంఎస్ ధోనీని తలపించావ్' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. 2016లో రాస్ టేలర్‌ను మహీ నో-లుక్ రనౌట్ చేశాడు. ఇక ఈ మ్యాచులో శ్రీలంక 28 పరుగుల తేడాతో గెలిచింది. ఛేదనలో బంగ్లాదేశ్ 19.4 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది.

రహస్యతో కిరణ్ అబ్బవరం ప్రేమ

త్వరలోనే పెళ్లిపీటలు ఎక్కబోతున్నట్లు వెల్లడి

టాలీవుడ్ లో ఇంకో యువ నటుడు పెళ్లి పీటలు ఎక్కబోతున్నాడు. తనదైన శైలిలో, యాసతో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకున్న యువ నటుడు కిరణ్ అబ్బవరం ఇప్పుడు వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టబోతున్నారు. 'రాజావారు రాణిగారు' సినిమాతో తెలుగులో నటుడిగా ఆరంగేట్రం చేసిన కిరణ్ ఇప్పుడు అదే సినిమాలో కథానాయికగా చేసిన రహస్యని వివాహం చేసుకోబోతున్నాడు. ఈ విషయాన్నీ అయన అధికారికంగా ప్రకటించారు. తన పక్కన కథానాయికగా చేసిన సహచర నటిని కిరణ్ అబ్బవరం పెళ్లిచేసుకోబోతున్నారని ప్రకటించారు. వీరిద్దరూ ఆ సినిమా విడుదలైన దగ్గర నుంచి ప్రేమలో వున్నట్టుగా తెలుస్తోంది. గత కొన్ని నెలలుగా ఇద్దరూ ఇక వివాహ బంధంలోకి అడుగు పెట్టాలని అనుకున్నారని, అందుకు తమ కుటుంబంలోని పెద్దల అనుమతి తీసుకున్నారని తెలిసింది. కిరణ్ అబ్బవరం, రహస్య గత ఐదేళ్లుగా ప్రేమించుకుని, రిలేషన్ షిప్ లో ఉంటున్నారు అని ఈ ప్రకటనలో తెలిపారు. ఈ వారమే ఇరు కుటుంబాల పెద్దల సమక్షంలో వీరి నిశ్చితార్థం జరగనుంది అని తెలిపారు. తన జీవితాన్ని ఎప్పుడూ ప్రైవేట్ గా ఉంచుకుంటారు కిరణ్ అబ్బవరం. తన వ్యక్తిగత విషయాలు బయటకు ఫోకస్ కానివ్వరు.

ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యుల సమక్షంలో సింపుల్ గా, ప్రైవేట్ గా ఈ నిశ్చితార్ధ కార్యక్రమం జరగనుంది. ఈ నిశ్చితార్థం, పెళ్లికి సంబంధించిన తేదీలు, ఇతర వివరాలు త్వరలో కిరణ్ అబ్బవరం తరపున అతని టీమ్ వెల్లడించనుంది. కెరీర్ పరంగా చూస్తే కిరణ్ అబ్బవరం ప్రస్తుతం 'దిల్ రూబా' సినిమాతో పాటు 1970వ దశకం నేపథ్యంతో సాగే ఓ పీరియాడిక్ మూవీ చేస్తున్నారు. ఈ చిత్రాల పూర్తి వివరాలు త్వరలో తెలియజేస్తారు.

ఆస్కార్ వేదికపై ఆర్ఆర్ఆర్ మరోమారు మెరుపులు

రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'ఆర్ఆర్ఆర్' ఈ ఏడాది ఆస్కార్ వేదికపైన మరోసారి మెరిసింది. లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్ వేదికగా ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం వేడుకగా జరిగింది. ఇందులో మరోసారి 'ఆర్ఆర్ఆర్' దృశ్యాలు కనిపించాయి. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సందర్భంగా 'ఆర్ఆర్ఆర్' హ్యాష్‌ట్యాగ్ ఎక్స్‌లో ట్రెండింగ్‌లోకి వచ్చింది. గతేడాది బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో 'నాటునాటు' పాట ఆస్కార్‌ను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. కోట్ల మంది భారతీయుల కలను నిజం చేసిన ఆ పాటలోని స్టెప్స్ తాజాగా జరిగిన ఆస్కార్ ప్రదానోత్సవంలోనూ కనిపించాయి. ఉత్తమ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో అవార్డును ప్రకటించే క్రమంలో తెరపై 'నాటునాటు' పాటను ప్రదర్శించారు. అలాగే ఇప్పటి వరకు సినిమాల్లో వచ్చిన బెస్ట్ స్టంట్స్‌కు సంబంధించిన ఓ ప్రత్యేక వీడియోను ఈ ప్రతిష్ఠాత్మక వేదికపై చూపించారు. ఇందులోనూ 'ఆర్ఆర్ఆర్'లోని రెండు యాక్షన్ షాట్స్‌ను చూపడం విశేషం. దీనికి సంబంధించిన వీడియోలను 'ఆర్ఆర్ఆర్' తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. దీంతో సినీప్రియులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'ప్రపంచం ఇంకా నాటునాటు ఫీవర్ నుంచి బయటకు రాలేకపోతోంది' అని కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ ఏడాది బెస్ట్ ఒరిజినల్ సాంగ్ అవార్డు 'బార్బీ' చిత్రంలోని 'వాట్ వాస్ ఐ మేడ్ ఫర్' అనే పాటకు వచ్చింది. ఈసారి ఆస్కార్‌లో క్రిస్టఫర్ నోలన్ తెరకెక్కించిన బయోగ్రాఫికల్ థ్రిల్లర్ 'ఓపెన్‌హైమర్' హవా కొనసాగింది. ఉత్తమ చిత్రంతో సహా మొత్తం ఏడు కేటగిరీల్లో అవార్డులను సొంతం చేసుకుంది

పుష్ప-2 సినిమా కోసం విశాఖకు అల్లు అర్జున్

భారీగా తరలివచ్చి స్వాగతించిన అభిమానులు

అల్లు అర్జున్ 'పుష్ప 2' సినిమా షూటింగ్ కోసం విశాఖపట్నం వెళ్లారు. ఇప్పుడు ఈ రెండో పార్టు ఆగస్టు 15న విడుదలవుతోంది. అందుకోసం షూటింగ్ కూడా త్వరితగతిని పూర్తి చెయ్యడానికి చూస్తున్నారు. ఈ సినిమాకి దర్శకుడు సుకుమార్, నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్. ఇప్పుడు ఈ సినిమా షూటింగ్ కోసమని విశాఖపట్నం వెళ్లిన అల్లు అర్జున్ కి విశాఖ విమానాశ్రయంలో అయన అభిమానులు ఘన స్వాగతం పలికారు. అతను హైదరాబాదు నుండి విశాఖపట్నం బయలుదేరగానే విశాఖ విమానాశ్రయానికి పెద్ద ఎత్తున అల్లు అర్జున్ అభిమానులు చేరుకున్నారు. విమానాశ్రయం నుండి బయటకి వచ్చిన అర్జున్ అభిమానులకి అభివాదం చేస్తూనే ఇక తాను బస చేసిన హోటల్ వరకు వెళ్లారు. అల్లు అర్జున్ కూడా ఇంతమంది అభిమానులు వస్తారని ముందుగా ఊహించి వుండరు. మామూలుగా సినిమా నటులు హైదరాబాదు నుండి బయట ప్రదేశాలకి వెళ్ళినప్పుడు విమానాశ్రయం దగ్గర కొంతమంది అభిమానులు ఉంటూ వుంటారు. కానీ అర్జున్ విషయంలో అలా కాకుండా కొన్ని వేలమంది అభిమానులు విమానాశ్రయానికి రావటంతో పాటు, తన అభిమాన నటుడు వాహనం ముందు కొన్ని వందల మోటారు సైకిళ్లతో ప్రయాణం చేస్తూ పూల వర్షం కురిపించారు. అల్లు అర్జున్ కి ఇప్పుడు ఎంత క్రేజ్ వుంది అనేది తెలుస్తోంది. సుకుమార్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్ అసోసియేట్‌తో మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తుంది. ఈ చిత్రం తాజా షెడ్యూల్ ఈ రోజు నుంచి వైజాగ్‌లో ప్రారంభమైంది. అభిమానులు ఆప్యాయతను చూసి ఐకాన్‌స్టార్ ఫిదా అయిపోయారు.

ఓపెన్ హైమర్‌కు అవార్డుల పంట

7 కేటగిరీల్లో ఆస్కార్ అవార్డులు

A FILM BY CHRISTOPHER NOLAN
OPPENHEIMER

ప్రస్తుతం ఎక్కడ చూసినా 'ఓపెన్‌హైమర్' చిత్రం పేరే వినిపిస్తోంది. విడుదలైన దగ్గర నుంచి వార్తల్లో నిలిచిన ఈ సినిమా.. సినీ రంగంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల్లో సత్తా చాటింది. ఏకంగా 7 కేటగిరీల్లో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. హాలీవుడ్ దర్శకుడు క్రిస్టఫర్ నోలన్ దర్శకత్వంలో వచ్చిన 'ఓపెన్‌హైమర్' గురించి కొన్ని ఆసక్తికర విషయాలు చూద్దాం.. దర్శకుడు క్రిస్టఫర్ నోలన్ 'ఓపెన్‌హైమర్' కోసం మూడేళ్లు కష్టపడ్డారు. 2020లో వచ్చిన 'టెనెట్' తర్వాత ఆయన పూర్తి శ్రద్ధ ఈ చిత్రంపైనే పెట్టారు. ప్రతి సన్నివేశాన్ని అద్భుతంగా మలిచి విజువల్ వండర్‌ను సృష్టించారు. ఇప్పుడు ఆ కష్టానికి ప్రతిఫలం దక్కింది. ఉత్తమ దర్శకుడిగా ఆస్కార్ వరించింది. సాధారణంగా నోలన్ సినిమాల్లో మనసును కదిలించే దృశ్యాలు ఎక్కువగా ఉంటాయి. అయితే, 'ఓపెన్‌హైమర్'లో మొదటిసారి శృంగార సన్నివేశాన్ని చేర్చారు. ఈ సీన్‌పై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..'ఇంతకు ముందు ఎప్పుడూ చేయని పనులు చేయాలంటే సవాలుగా ఉంటుంది. ఈ సీన్ పెట్టాలంటే భయపడ్డాను. తగు జాగ్రత్తలు తీసుకున్నాను' అన్నారు. క్రిస్టఫర్ నోలన్ తెరకెక్కించిన మొదటి బయోపిక్ 'ఓపెన్‌హైమర్' కావడం విశేషం. దీన్ని 'ది ట్రయంఫ్ అండ్ ట్రాజెడీ ఆఫ్ జె రాబర్ట్ ఓపెన్‌హైమర్' అనే పుస్తకం ఆధారంగా రూపొందించారు. ఈ ఆస్కార్ విన్నింగ్ దర్శకుడు 'ఓపెన్‌హైమర్' నిడివి విషయంలో ఏమాత్రం వెనకడుగు వేయలేదు. గతంలో ఆయన తెరకెక్కించిన చిత్రం ఇంటర్ స్టెల్లార్ 2 గంటల 49 నిమిషాల నిడివి ఉండగా.. ఈ చిత్రం మూడు గంటల రన్‌టైమ్‌తో ఆయన చిత్రాల్లో తొలి స్థానంలో నిలిచింది. అంత పెద్ద చిత్రమైనప్పటికీ దీనికి విపరీతమైన ప్రేక్షకాదరణ లభించింది. ఈ సినిమాలో సీజీఐ అంటే కంప్యూటర్ జనరేటెడ్ ఇమేజరీ ను ఉపయోగించకపోవడం గమనార్హం. ఇందులోని న్యూక్లియర్ పేలుడు దృశ్యాలతో కూడిన క్లైమాక్స్‌లో సీజీఐ సాయం లేకుండా రీక్రియేట్ చేశారు. దీనిపై మాట్లాడుతూ.. క్వాంటమ్ డైనమిక్స్, ఫిజిక్స్‌ను వీలైనంత వాస్తవికంగా చిత్రీకరించాలనుకొని ఇలా చేసినట్లు వెల్లడించారు. గతేడాది జులై 21న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రంపై విమర్శలూ వచ్చాయి. ఈ సినిమాలోని ఓ శృంగార సన్నివేశంలో మతగ్రంథాలను చూపించడంపై కొంతమంది ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కరెక్ట్ కాదంటూ పోస్ట్‌లు పెట్టారు. ఆ సీన్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు.

Edited printed published and owned by soyineni mahesh, RNI Reg no. APTEL/2001/5268 printed at m/s Ganesh printers ramantapur Hyderabad, published at m/s bavani publication trust
Plot No C-1/2c idl uppal hydrabad-500039 chieff editor : s.mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor musherabad hydrabad -500020